
# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 21 ఆగష్టు , 2025 | 16 పేజీలు



గంభీరావుపేట, ప్రభాతవార్త: ఎగువన కురుస్తు న్న భారీ వర్షాలకు ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లుతున్న గంభీరావు పేట మండలం నర్మాల నది జలాలకు బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మానేరు జలాలకు పూజలు నిర్వహించారు. ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 2 టీ.ఎం.సీ.లు కాగా, పూర్తిగా స్థాయిలో నుండి పరవళ్ళు తొక్కుతుంది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ను కలెక్టర్, ఎస్పీలు ప్రాజెక్టు నీటిమట్టాన్ని పరిశీలించారు.

## మానేరు కుడి కాలువ నీరు విడుదల

### మానేరు జలాలకు పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

16వ పేజీలో...

# సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు..




### బొగ్గు గనులను కేటాయించకుండా గారడి మాటలు పలుకుతున్న కాంగ్రెస్.. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు గనులు తీసుకురాకుండా గారడి మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని రాష్ట్ర మాజీ మంత్రి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు బుధవారం తెలంగాణ భవన్ లో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్త బొగ్గు గనుల సాధన కోసం, ఆదాయ పన్ను రద్దు కోసం ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సింగరేణి భవన్‌ను ఎదుట నిరసన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

2 లో..



2వ పేజీలో...

## కొలిచిన వారికి కొంగుబంగారం

- ప్రతిరోజు పోచమ్మ తల్లిని దర్శించుకునే భక్తులు
- వైభవంగా ప్రారంభమైన లోకమాత
- పోచమ్మ తల్లి 63వ వార్షికోత్సవములు
- 63 ఏళ్ళుగా జగిత్యాల వాసులను కాపాడుతున్న తల్లి
- 1962 లో అష్టగ్రహ కూటమిలో అనుగ్రహించిన అమ్మోరు
- స్వయంభూగా వెలసి సర్వకాల సర్వావస్థలలో సంరక్షిస్తున్న పెద్దమ్మ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

జన సంరక్షణే జగజ్జనని ధ్యేయంగా ఆది పరాశక్తి అంశతో స్వయంభుగా వెలసిన లోకమాత పోచమ్మతల్లి '63వార్షికోత్స వములు" ఈనెల 20 నుండి బుధవారము ఈనెల 22 శుక్రవారము వరకుజరుపనున్నామని అత్యంత వైభవముగా జరుగనున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షులు గాజుల రాజేందర్ తెలిపారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

### నెలవారి సమీక్ష సమావేశంలో సిపి



2వ పేజీలో...

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని సిపి గౌస్ ఆలం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావ రణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి




2వ పేజీలో...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: వివిధ ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్య సాధనలో ఆర్థిక పరమైన అంశాల్లో బ్యాంకర్లు సహకరిం చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

# సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు

### బొగ్గు గనులను కేటాయించకుండా గారడి మాటలు పలుకుతున్న కాంగ్రెస్.. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు గనులు తీసుకురాకుండా గారడి మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని రాష్ట్ర మాజీ మంత్రి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు బుధవారం తెలంగాణ భవన్ లో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్త బొగ్గు గనుల సాధన కోసం, ఆదాయ పన్ను రద్దు కోసం ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సింగరేణి భవన్ ను ఎదుట నిరసన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు కొత్త బొగ్గు గనులను సాధించడంతోనే ముడిపడి ఉన్నదని సమావేశం అభిప్రాయపడింది. ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా తెలంగాణ లోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నాలుగు ఉమ్మడి జిల్లాలలోని బొగ్గుబ్లాకులను సింగరేణికే కేటాయించి, కార్మికుల భవిష్యత్తును, తెలంగాణ ప్రజల ఉపాధి అవకాశాలను కాపాడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త బొగ్గు గనులు సింగరేణి సంస్థకు కేటాయించే విధంగా చొరవ చూపాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది.ఇన్కమ్ టాక్స్ ను బొగ్గు గని కార్మికులకు రద్దు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.సింగరేణి సంస్థ 2024 25 సంవత్సరంలో సాధించిన లాభాలను వెంటనే ప్రకటించాలని, అందులో నుండి 35శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేసింది. 190/240 మాస్టర్లు పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని, వివిధ డిజిగ్నేషన్లపై యాక్టింగ్ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న వివిధ డిజిగ్నేషన్ లలో ఖాళీలను పూరిం చాలని డిమాండ్ చేసింది. 40 వేల



కోట్ల రూపాయల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసింది. సింగరేణి సంస్థ పరిరక్షణకు సేవ్ సింగరేణి బచాలో కాంగ్రెస్ కు హటావో పేరిట సింగరేణి యాత్ర నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణారెడ్డి, బాల్క సుమన్, పుట్ట మధుకర్, కోరుకంటి చందర్, హరిప్రియ నాయక్, చిన్నయ్య, దివాకర్ రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య, ఉపాధ్యక్షులు బడికల సంపత్ మంగీలాల్ తో పాటు 10 డివిజన్లో ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గం కౌన్సిల్ సభ్యులు అత్యధికంగా హాజరయ్యారు.

### టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడుగా కొప్పుల

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను టీబీజీకేఎస్ కేంద్ర జనరల్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సంఘం గౌరవాధ్యక్షుడుగా కొప్పుల ఈశ్వర్ పేరును ప్రతిపాదించగా నూనె కొమురయ్య కేతిరెడ్డి సురేందర్ రెడ్డి కాపు కృష్ణ బలపరిచారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు ఏకగ్రీవంగా ఈశ్వరన్నను హర్షద్వానాల మధ్యకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం గితీబిరేళీ అధికార ప్రతినిధి పర్లపల్లి రవి . వడ్డేపల్లి శంకర్ చెల్పూరి సతీష్ చల్ల రవీందర్ రెడ్డి ఇందూరి సత్యనారాయణ చిలకలపల్లి శ్రీనివాస్ అబ్దుల్ గని బొడ్డు రమేష్ .ముదంపల్లి రాజేశం దూట శేషగిరి పాల్గొన్నారు.



# మానేరు కుడి కాలువ నీరు విడుదల

### మానేరు జలాలకు పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లుతున్న గంభీరావుపేట మండలం నర్మాల నది జలాలకు బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మానేరు జలాలకు పూజలు నిర్వహించారు. ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 2 టీ.ఎం.సీ.లు కాగా, పూర్తిగా స్థాయిలో నుండి పరవళ్ళు తొక్కుతుంది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ను కలెక్టర్, ఎస్పీలు ప్రాజెక్టు నీటిమట్టాన్ని పరిశీలించారు. ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేశారు.అప్పర్ మానేరు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లోకి ఎగువ నుంచి 9500 క్యూసెక్కుల నీరు వస్తుందని, అదే స్థాయిలో కిందికి వదులుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి మట్టాన్నీ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని వదలాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్, డీఈ నర్సింగం, డి.వి.హెచ్.ఓ. రవీందర్ రెడ్డి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను పగడ్బందీగా నిర్వహించాలి

### నెలవారి సమీక్ష సమావేశంలో సిపి



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని సిపి గౌస్ ఆలం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారంకరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా శాంతి మరియు సంక్షేమ కమిటీలతో సమావేశాలు నిర్వహించాలన్నారు.పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా వుంటూ బారికేడ్లు , లాఠీలు, హెల్మెట్‌లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్‌స్పెక్టర్ అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు.డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జ్‌గా నియమించాలని, తిరిగి సెక్టార్‌లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్‌సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన కొత్త సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారు.సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని ఆదేశించారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాల న్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుచేయడం వలన నేరాలు చేదన, అదుపు చేయగలమన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (ఏ. ఆర్.) భీంరావు, ఏసీపీలు, వెంకటస్వామి (టౌన్), హుజురాబాద్ ఏసీపీ వి మాధవి , యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్బి), వేణుగోపాల్ (సీటీసీ), సతీష్ , విజయకుమార్ (రూరల్), శ్రీనివాస్ జి (సీసీఆర్బి), నర్సింహులు (సీసీఎస్) లతో పాటు కమీషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్.హెచ్.ఓ. లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** వివిధ ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్య సాధనలో ఆర్థిక పరమైన అంశాల్లో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. 2025 26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి జూన్ 2025 నెల వరకు రూ. 4314.88 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 1591.41 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1186.38 కోట్లు, విద్యా రుణాలకు రూ.3.38 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.57.24 కోట్లు, స్వయం సహాయక సంఘాల రుణాలు రూ.258 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 1218.47 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 30.06.2025 వరకు 32.12 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం జూలై 1వ తేదీ నుండి జన సురక్ష శిబిరాలు కరీంనగర్ జిల్లాలో ప్రతిగ్రామంలో నిర్వహిస్తున్నారని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ప్రతి ఒక్కరు స్కీమ్‌లలో చేరాలని సూచించారు. జిల్లాలోని సుమారు 2800 మంది మున్సిపల్ కార్మికులు మల్టీపర్పస్ వర్కర్లను ఈ బీమా లో చేర్పించామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న చిరు ఉద్యోగులను ఈ స్కీములలో చేర్పించాలని సూచించారు.జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఇతర పొదుపు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వివరాలు బ్యాంకులో సమర్పించి రీ కేవైసీ చేసుకోవాలని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన, దివ్యాంగులు వయోవృద్ధులకు ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, వీరికి ఖాతాలు ప్రారంభించేందుకు బ్యాంకులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్.బి.ఐ అధికారి తాన్య, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్, టీజీబి ఆర్ఎం బాలనాగు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాతవార్త కోనారావుపేట

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడు తూ... సెల్ ఫోన్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్నీ అనర్థాలు కూడా ఉన్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులై సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి సాగుకుపాల్పడినా, రవాణా చేసినా మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్



నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగాఉన్నామని వారు తెలిపారు. యువత ఎక్కువ మంది మత్తుపానీయాలకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ప్రాణాలువదులుకుంటున్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని, అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని సూచించారు. చదువుకోవాల్సి న వయసులో బెట్టింగ్ల కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారన్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారన్నారు. రుణయాప్ ను ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## గణేష్ మండపానికి లక్ష రూపాయల విరాళం ఇచ్చిన ఎన్నారై మోతే బాబు

చందుర్తి ఆగస్టు 20 ప్రభాతవార్త



చందుర్తి వ లో స్థానిక పోచమ్మ దేవాలయం సమీపంలో కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న గణేష్ నవరాత్రి ఉత్స వాలలో భాగంగా గణేష్ మండపానికి ప్రముఖ ఎన్నారై మోతే బాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి సత్యం తో కలిసి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండప నిర్మాణంతోపాటు గణేష్ విగ్రహానికి లక్ష రూపాయలు బాబు విరాళాలు ఇవ్వడం అభినందనీయమన్నారు, ఈ సందర్భంగా ఎన్నారై బాబును యువకులు సన్మానించారు,ఈ కార్యక్రమం నాయకులు దారం చంద్రం, సతీష్, కింగ్స్ యూత్ సభ్యులు మోతే శ్రీనాథ్, మోతే రాజు, మోతే సన్నీ, బొడ్డు అన్వేష్, సాయి ,అభి, ఆదర్శ్, ఇమ్రాన్, బొల్లు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కుమార్



చందుర్తి ఆగస్టు 20 ప్రభాతవార్త

చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన కట్కూరి దేవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మృతుడి తనయుడు ఎలియా ను చందుర్తి మాజీ జడ్పీటీసి నాగం కుమార్ బుధవారం పరామర్శించారు, అలాగే సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ కూడా పరామర్శించారు, వీరి వెంట నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, సంటి దాసు, వట్టి మల్ల రవి, నీరటి ప్రసాద్, బోప్ప వెంకన్న ఉన్నారు.

## భార్యను బ్యాట్ తో కొట్టిన భర్త పై కేసు నమోదు

చందుర్తి ఆగస్టు20 ప్రభాతవార్త

చందుర్తి మండలం రామరావుపల్లె గ్రామానికి చెందిన చల్ల సంపత్ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో భార్య లహరి ని మంగళవారంక్రికెట్ బ్యాట్ తో తలపై కొట్టడంతో తలకు తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భర్త సంపత్ పై బుధవారం దాడి కేసు నమోదు చేసినట్టు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు,

## రాబోయేది రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం.

ప్రభాతవార్త కొనరావుపే

రాబోయేదిరాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం అన్నారు బుధవారం మండల కేంద్రంలోని జిల్లా కార్యదర్శిగా నూతనంగా నియమకమైన గోపాడి సురేందర్ రావు ఘనంగా సన్మానించారు ప్రధాని మోడీ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారని వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏకలవ్యలో రాజీవ్ గాంధీ జయంతి

.ప్రభాతవార్త కొనరవుపేట

మండలం మరిమడ్ల ఏకలవ్య ఆవాస పాఠశాలలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపాల్ రామ్ సూరజ్ యాదవ్ మాట్లాడుతూ. స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని నాడు పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారని పాఠశాలలు అభివృద్ధి చెందాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## పేదల పార్టీ బిజెపి.

ప్రభాతవార్త కొనరవుపేట

భారతీయ జనతా పార్టీ పేదల పార్టీ అని బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల కర్ బాలాజీ అన్నారు బుధవారం చింతల పరిసరాములు ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపిని ఘనంగా సత్కరించారు తప్పక పేదల సంక్షేమం కోసం ప్రధానమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి, బీజేపీ ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఎల్లారెడ్డి పేట ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్ నాయకులు జింక వెంకటి, డాక్టర్ మల్లేశం, దుర్గం తిరుపతి,కదర్ల వికాస్, లంబ వేణు, చల్లా జితేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మత్స్యకారులు అధునాతన సాంకేతికతను పెంపొందించుకోవాలి

చందుర్తి ఆగస్టు 20 ప్రభాతవార్త

చేపల పెంపకంలో మత్స్యకారులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. బుధవారం మర్రిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన చేపల, రొయ్యల పచ్చళ్ళ దుకాణనన్ని శ్రీనివాస్ ప్రారంభించారు, మత్స్య సహకార సంఘం వారి ఆధ్వర్యంలో చేపల,రొయ్యలతో పచ్చళ్ళు తయారీ చేసి బహిరంగ మార్కెట్ లో విక్రయించడం అభినందనీయం అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి అనేక సదుపాయాలు కల్పిస్తుం దన్నారు...రాజన్న సిరిసిల్లలో మత్స్యకారులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు.మన ప్రాంతం నుండి ఎక్కవగా 42 సొసైటీలు శిక్షణ తరగతులకు ఎంపికైనట్టు తెలిపారు.. మన ప్రాంతంలో మిడ్ మానేరు,ఎగువ మానేరు, మల్కాపేట రిజర్వాయర్ వీటితోపాటు ప్రతి గ్రామంలో చెరువులు కుంటలు మత్స్య సంపద పెంపొందడానికి తోడ్పడు తున్నాయని తెలిపారు.. ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చెప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. గతంలో మిడ్ మానేరు పరిధిలో కేజీ కల్చర్ విధానంలో చేపల పెంపకానికి పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, మాజీ సర్పంచ్ నేతి కుంట జలపతి, నాయకులు దూది శ్రీనివాసరెడ్డి, సంతపురి బాలు, ధర్మపురి శ్రీనివాస్, ఇందూరి మాదు, తుపాకుల రవి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి



.ప్రభాతవార్త కోనారావుపే

యువత రాజీవ్ గాంధీ ఆశయాలనుకొనసాగించాలని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మాజీ సర్పంచ్ చందనగిరి గోపాల్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికినఆధునిక భారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రధాత, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు పాటుపడాలని ఆయన దేశ అభివృద్ధి కోసం పాటుపడి ప్రాణాలను కోల్పోయాడని ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మాందాల లింబయ్యా , ప్రభాకర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు రాస రవీందర్ రెడ్డి , నాయకులు ధర్మయ్య భగవంతరెడ్డి గొట్టే రవీందర్ మధుకర్ రెడ్డి నిత్యానందం అనిల్ రెడ్డి అంజి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## జోగాపూర్ లో చిన్నారులకు అన్నప్రాస

చందుర్తి,ఆగస్టు 20: ప్రభాతవార్త



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో బుధవారం ( ఐసిడిఎస్) అంగన్వాడి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ లో ఇచ్చే బలవర్ధక ఆహారంతో చిన్నారులు త్వరితగతన ఎదుగుతారని తెలిపారు. ఆరు నెలలు నిండిన ప్రతి చిన్నారికి అంగన్వాడి కేంద్రాల్లో బాలామృతం ఇస్తున్నామన్నారు. బరువు,ఎత్తు,తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ ఇస్తున్నామన్నారు. తల్లి, పిల్లల సంక్షేమమే ఐసిడిఎస్ ధ్యేయమన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు రమా దేవి, మోనిక శ్రీదేవి, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని బుధవారం ఇంద్ర చౌక్ వద్ద ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆధునిక భారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రధాత, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు పాటుపడాలని ఆయన దేశ అభివృద్ధి కోసం పాటుపడి ప్రాణాలను కోల్పోయాడని ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్యా, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఎర్రం నర్సయ్యా, కేసిరెడ్డి నర్సారెడ్డి, తర్రె లింగం, పల్లి గంగాదర్, అల్లూరి లచ్చిరెడ్డి, మాడిశెట్టి అభిలాష్, ఎర్రం రాజలింగం, అంబాటి శ్రీదర్,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల క్రీడలను విజయవంతం చేయండి

చందుర్తి,ఆగస్టు 20: ప్రభాతవార్త

పాఠశాల క్రీడలను విజయవంతం చేయాలని ,ఎస్ జి ఎఫ్ క్రీడల నిర్వహణలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులందరూ చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ కుమార్ తెలిపారు.చందుర్తి మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు, కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు క్రీడల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈనెల 22, బాలికలకు,23 న బాలుర లకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్టడీ సర్టిఫికెట్లతో ఉదయం 9 గంటలకు చందుర్తి పాఠశాల మైదానంలో హాజరు కావాలని కోరారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మేడిపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులో భారత దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక సంస్కరణలు చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ గారు అన్నారు. యువకులే దేశానికి వెన్నుముక అని వారి ఓటు హక్కును 21 నుండి 18 సంవత్సరాల కుదించి యువకులను దేశ భవిష్యత్తు నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పించారని, ఐటీ రంగంలో అనేక సంస్కరణలు చేసి మొట్టమొదటగా ఐటీని భారతదేశానికి పరిచయం చేసి దేశ భవిష్యత్తును మరో స్థాయికి తీసుకెళ్లారన్నారు. వ్యవసాయ రంగంలో కావచ్చు విద్యారంగంలో కావచ్చు ఉపాధి కల్పనలో కావచ్చు ఆయన చేసిన సంస్కరణలు నేటికి అలానే ఉన్నాయి అన్నాయని, వారి బాటలోనే నడుస్తూ వారి ఆశయాలను సాధిస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు మేధారి లాజర్, కిషన్ సెల్ అధ్యక్షులు మామిడి రాజ్ శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొంగోని రాజగౌడ్, ఉరుమడ్ల నర్సయ్య,ప్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మార్గం నర్స రెడ్డి, ముస్కెం జలంధర్ గౌడ్,కుంట శంకర్, సుదబోయిని రాజేష్, వేముల లింబాద్రి ఎండి యూసుఫ్, శ్రీనివాస్ రావు, దామెర సల్మాన్, కుంటనారాయణ,యాగండ్ల శ్రీనివాస్, మండల నాయకులు,గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**భీమారంలో...** భీమారం : ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలు భీమారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార, సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి, తన చివరి ఊపిరి ఉన్నంతవరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఆ విశ్రాంతి ధీరుడు, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, గాంధీ వారసత్వాన్ని పెంచుకొని దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన నాయకుడు స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీరటి మల్లేశం, ఉరుమట్ల లక్ష్మన్, మండల ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఉమ్మడి రవి, మార్కెట్ కమిటీ సభ్యులు దాసరి గణేష్, సురకంటి రాజిరెడ్డి, బీసీ సెల్ అద్యక్షులు ముంజ కిసాన్, మండల మైనారిటీ సెల్ అద్యక్షులు ఎండి సయ్యద్, మండల సోషల్ మీడియా ఇంచార్జ భూరం అరుణ్, సీనియర్ నాయకులు పెడిమల్ల గంగాధర్, చెక్కపెల్లి శంకర్, చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, కొత్తపల్లి అజేయ్, పృట నరహరి, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, పుల్లురి దేవయ్య, గంగాధర్,బుమల్ల మహేష్, పెద్దిరెడ్డి స్వామి రెడ్డి, రెండ్ల మధు, రాకేష్, వెంకటేష్, ఆవ శంకర్, పుట్ట రాజేందర్, బందెల గంగాధర్, బాలసాని మారుతి, అడ్లగట్ట ప్రేమ్, ఎండి నిజమొద్దిన్, ప్రవీణ్, ఉత్కం అజేయ్, లక్ష్మన్, తేలు జలందర్ తదిరులు పాల్గొన్నారు.

## భేటీ బచావో భేటీ పడావోపై అవగాహన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం నిర్వహిస్తున్న భేటీ బచావో బేటి పడావో అంకురం లో భాగంగా కోరుట్ల నుండి అర్బన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ) మీడియం చదువుతున్న ఉన్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సాధికారత కేంద్రం బృందం వారు మాట్లాడుతూ లింగ సమానత్వం గురించి, లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కార) చట్టం 2013 , మానసిక ఆరోగ్యం గురించి, చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి అనేదాన్ని గురించి మరియు ఋతు పరిశుభ్రత పై అవగాహన ,భేటీ బచావో భేటీ పడావో, గురించి వివరించారు. ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు, ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు అవగాహన కల్పించారు. ఆడపిల్లల పైన జరుగుతున్న వివక్షత, ఆడపిల్లలు విద్యలో కూడా ముందుండేలా కృషి చేయాలని, బాలికల హక్కులు చట్టాల గురించి కూడా వివరిస్తూ మహిళ హక్కులు, రక్షణల గురించి, వారికి కెరీర్లో ఎదిగేవిధంగా చూడాలని ఫోక్సో చట్టం, చైల్డ్ హెల్ప్ లైన్ సర్వీసెస్, సఖి అందించే సేవలు , సైబర్ నేరాల గురించి, వాటి వలన కలిగే అనర్ధాల నుండి ఎలా బయటపడాలి విషయాలు వివరించారు. సఖి మహిళ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 గురించి, షి టీమ్ నెంబర్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, డ్రగ్స్ అడిక్షన్పై వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ భూమయ్యా, జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం ,జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ మానస, విద్యార్థులు, పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్స్ దరఖాస్తు చేసుకొనుటకు కేంద్ర బీడీ సంక్షేమ బోర్డు ద్వారా దరఖాస్తులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు నెలల క్రితం పిఎఫ్ పొందిన బీడీ కార్మికురాలు వార్షిక ఆదాయం లక్ష 20000 ఇన్కమ్ సర్టిఫికెట్ పొందపరచాలని, ఒకటవ తరగతి నుండి నాలుగవ తరగతి చదివే పిల్లలకు వెయ్యి రూపాయలు, ఐదు నుండి 8వ తరగతి వరకు పదిహేను వందలు 9 నుండి 10 వరకు 2000, ఇంటర్మీడియట్ విద్యార్థులకు 3000 డిగ్రీ పీజీ డిప్లొమా కోర్సులకు 6000, ఐటిఐ పాలిటెక్నిక్ 8000, ప్రొఫెషనల్ డిగ్రీ పోలీసులు చదివే విద్యార్థులకు 25000 వేల రూపాయలు స్కాలర్షిప్స్ అందుతాయన్నారు. ఒకటి నుంచి పది తరగతి చదివే విద్యార్థులు ఆగస్టు 31 లోపు దరఖాస్తులు ఇంటర్ నుండి పై చదివే విద్యార్థులు అక్టోబర్ 31 లోపు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ ఉపకార వేతనం ప్రభుత్వ ఆమోదిత పాఠశాలలో మరి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు.

## రైతులు ఎరువుల వాడకంలో జాగ్రత్తలు వహించాలి: జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



రైతులు ఎరువులు మోతాదు ప్రకారం వాడాలని, ఎక్కువ మోతాదు లో వాడినట్లయితే మొక్కలో రసం పెరిగి తీపి పెరగడం వలన పురుగులు ఆకర్షించే బడి పంట ను నష్టపరిచి దిగుబడిని తగ్గిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ రైతులతో కోరారు. మండల కేంద్రంలో పలువురు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన ఆయన మాట్లాడుతూ వర్షం ఉన్న రోజున ఎరువులు, పురుగుల మందుల పిచికారి వాయి దా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ, రైతులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## రంజిత్ కుమార్ కు సన్మానం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో .దుబాయిలో మా గల్ఫ్ వారు నిర్వహించినటువంటి గల్ఫ్ కార్మికుల గీతాలాపనలో మొదటి విజేతగా బినవేణి రంజిత్ నిలిచారు. రంజిత్ కు ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. బిఆర్కె ఫోక్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా కూడ ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు. ఈ అవార్డును అందుకున్న రంజిత్ ను శ్రీ కృష్ణ యాదవ యూత్ సభ్యులందరు అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్ యూత్ అధ్యక్షులు భీనేని రాజు, దేవాయాదవ్, ఉపాధ్యక్షులు ఆది రాము కుర్మ, క్యాషియర్ బినవేని రమేష్ యాదవ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు

## సంస్కరణల సృష్టి కర్త రాజీవ్ గాంధీ

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, ప్రభాతవార్త :** దివంగత మహానేత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణం జువ్వాడి భవన్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఈ దేశానికి స్వర్గీయ రాజీవ్ గాంధీ తీసుకవచ్చిన టెలికమ్యూనికేషన్స్, ఐటి రంగం, అలీన విధానం, 18 ఏళ్లకే ఓటు హక్కు, గ్రామాలకు టెలిఫోన్ విస్తరణ, ఎడ్యుకేషన్ పాలసీ, పొరుగు దేశాల పట్ల మైత్రి ఇలా చెప్పుకుంటు పోతే దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తెచ్చిన ధీరుడన్నారు. ఆయన పనులను చూసి ఓర్వలేని కొంత మంది ఎల్టిటిఇ ఉగ్రవాదులు ఆయన్ను పగ బట్టి 1992 మే21 న పెరుంబుదూర్ లో ఆయన్ను హత్య చేశారన్నారు. ఆయన్ను హత్య చేయడాన్ని యావత్తు దేశం మొత్తం ఖండిస్తూ.. ఆ రోజును జాతీయ ఉగ్రవాద నిర్మూలన దినోత్సవంగా జరుపు కుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, పట్టణ కార్యదర్శి మేకల నరసయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎం బేరి నాగభూషణం, వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, చిట్యాల లక్ష్మీనారాయణ, సదుల వెంకటస్వామి,ఎడ్ల రమేష్, ముక్కెర లింబాద్రి, ముల్క ప్రసాద్,డాక్టర్ రమేష్ రియాజ్ పాల్గొన్నారు

## పేదవారికి ఉచితంగా సేవలు అందిస్తా : డాక్టర్ కృతిక

**కోరుట్ల, ప్రభాతవార్త :** పేద మహిళలకు ఉచితంగా సేవలందిస్తానని డాక్టర్ గుండేటి కృత్తిక తెలిపారు. బుధవారం రోజు వెలువడ్డ నీట్ పీజీ ఫలితాల్లో ఆలిండియా 17909 ర్యాంకు సాధించింది. 2,45,000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా కృతిక 17909 సాధించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ఆమెను అభినందించారు.

## శ్రీ లోకమాత పోచమ్మ తల్లి వార్షికోత్సవం వేడుకలు

### అమ్మవారికి 108 మంది దంపతులచే

### అష్టోత్తర శత (108) కళశాభిషేకం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా కేంద్రాల్లోని శ్రీ లోకమాత పోచమ్మ తల్లి 63వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉదయం నుండి ప్రత్యేక పూజలను నిర్వహించి. అమ్మవారికి పంచామృతములతో అభిషేకాలు నిర్వహించి, పవిత్ర ప్రయాగ్ రాజ్ కుంభమేళ మరియు గోదావరి జలములతో 108 దంపతులచే అష్టోత్తర శత (108) కళశాభిషేకం నిర్వహించారు. ఈ పూజాక్రతులను బ్రహ్మశ్రీ తిగుళ్ల విషుశర్మ, ఆలయ అర్చకులు నిర్వహించారు. మొదటిరోజు కావడంతో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పలు పుష్పాలతో చక్కగా అలంకరించి మంగళహారతులను సమర్పించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, గాజోజి రాజగోపాల్ చారి , రాఘవ చారి, జనగామ గంగాధర్, అయిలా చంద్ర ప్రకాశ్, మునిధర్ ,వడ్డురి హరికృష్ణ, సత్యజిత్ , ప్రవీణ్, ఆలయ పూజారి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## 3లక్షల ఎల్ ఓ సి అందజేసిన

### జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 44వ వార్డుకు చెందిన మహమ్మద్ లియాఖత్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా స్థానిక యూత్ నాయకులు ఫారూఖ్ లియాఖత్ ఆరోగ్య,ఆర్థిక పరిస్థితి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రిలో గుండె శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 3 లక్షల రూపాయల ఎల్ఓసిని లియాకత్ కుటుంబ సభ్యులకు హైదరాబాదులో అందజేశారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స నిమిత్తం 3లక్షల రూపాయల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు లియాఖత్ కుటుంబ సభ్యులు.

## విద్యార్థులకు యూనిఫాం వితరణ

బచ్చన్నపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్నటువంటి మండలపరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బచ్చన్నపేట బిజెపి మండలఅధ్యక్షులు బంగారు మహేష్, వారి స్నేహితులు కన్నెఅశోక్, కుక్కలకిషన్ కలిసి విద్యార్థులకు రూ.75వేల విలువైన యూనిఫామ్, షూ,మొత్తం విద్యార్థులు 130మంది విద్యార్థులకు యూనిఫామ్, షూ, అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మేం చదువుకున్నటువంటి పాఠశాలలో విద్యార్థులకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు చదువుకొని గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని వారు కోరారు.



# పిరాయింపుల చట్టాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు

### రాజీవ్ గాంధీ సేవలు

### మరచిపోవద్దు

### ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

### వేడుకలు

### పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఫిరాయింపుల చట్టాన్ని అమలు చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీని అని సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ..మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ ఫిరాయింపులను అరికట్టడానికి దేశంలో పార్టీ ఫిరాయింపు చట్టాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ కలిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో ఆనాటి ప్రధాని దేశ సమగ్రత సమైక్యత కొరకు పాటుపడుతున్న సందర్భంగా బలి కావడం ఆ పరిస్థితులలో దేశానికి నాయకత్వం వహించడానికి భవిష్యత్తు ప్రధాని ఎవరు అని యావత్ ప్రజానీకం ఎదురుచూస్తున్న తరుణంలో రాజీవ్ గాంధీ భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నవ తరానికి యువతకు ప్రాధాన్యత కల్పించే విధంగా రూపకల్పన చేశారు భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో ఒక శాంతి కాముక దేశంగా నిలబెట్టే విధంగా సాంకేతిక విద్యకు ప్రాధాన్యత కల్పించ చేయడానికి భారతదేశాన్ని ఆధునిక యుగంలో ముందుకు తీసుకెళ్లడానికి ఆనాడే అడుగులు వేసినటువంటి ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందిదేశంలోని కోట్లాదిమంది నిరుద్యోగ యువత ఆధారపడుతున్నటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కల్పింపిప చేయడానికి ఆనాడే సాన్ ఫిట్రోడను సలహాదారుడిగా నియామకం చేసుకొని నాంది పలకడం జరిగిందిఅదేవిధంగా దేశ నిర్మాణంలో యువతకు ప్రాధాన్యత కల్పించ చేయబడే



విధంగా 21 సంవత్సరాల వరకు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు కుదింపు చేసి 18 సంవత్సరాల ప్రతి యువకుడు దేశ నిర్మాణంలో పాత్ర వహించే విధంగా మార్పు తీసుకురావడం జరిగింది అంటే రాజీవ్ గాంధీ అని చెప్పక తప్పదురాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి ఉండే విధంగా ఆనాటి నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రాజ్యాంగ విలువలను అనుగుణంగా ప్రజాస్వామ్య హక్కులు నిలబెట్టే విధంగా పార్టీ ఫిరాయింపులను అరికట్టడం కొరకు దేశంలో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని రూపొందించి ఏ పార్టీకి ఎంపికైనటువంటి అభ్యర్థి అదే పార్టీలో కొనసాగే విధంగా పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని 1985లో రాజీవ్ గాంధీ రూపొందించి దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందిస్థానిక సంస్థలకు ప్రాధాన్యత కల్పించ చేయబడే విధంగా గ్రామీణ ప్రాంతమే కానీ పట్టణ ప్రాంతమే కానీ కేవలం ఎన్నికలు నిర్వహిస్తేనే సరిపోదు ఎన్నికల నిర్వహణతో పాటు నిధులు కూడా సమకూర్చబడాలనే ఆలోచనతోని ప్రత్యక్షంగా ఢిల్లీ నుండి గల్లీకి నిధులు సమకూర్చబడే విధంగా చట్టంలో మార్పులు తీసుకొచ్చి మనకు కేంద్రం నుండి లభించే గ్రాండ్స్ అన్నిటికీ రూపకల్పన చేసింది రాజీవ్ గాంధీ బలహీన వర్గాలకు స్థానిక సంస్థలలో 33 శాతం ఆనాడు రిజర్వేషన్ సౌకర్యం కల్పించ చేయబడే విధంగా మహిళలకు ప్రాధాన్యత కల్పించ చేయబడే విధంగా చట్టంలో మార్పులు చేసినటువంటి ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందిఅటువంటి మహాత్ముడు ప్రపంచ శాంతిని కోరడంలో భాగంగా శ్రీలంక మన పొరుగు దేశంలో శాంతిని నెలకొల్పాలని తపనతోని తీసుకున్న చర్యలతో ఏ విధంగా కలుస్తాను ఉగ్రవాదులు ఆనాడు ఇందిరా గాంధీ గారిని బలి తీసుకోవడం జరిగిందో అదే విధంగా శ్రీలంక ఉగ్రవాదులు రాజీవ్ గాంధీ గారిని బలి తీసుకోవడం జరిగిందిదేశ స్వాతంత్రం కొరకు ఎందరో మహానుభావులు ప్రాణాలు త్యాగాలు చేశారు కానీ దేశ స్వాతంత్ర అనంతరం ఈ ప్రజాస్వామ్యత భారతదేశంలో దేశ సమగ్రత కొరకు సమైక్యత కొరకు ప్రాణాలర్పించినటువంటి త్యాగమూర్తులు కేవలం ఇంద్ర గాంధీ రాజీవ్ గాంధీ అటువంటి త్యాగమూర్తులు మనకు ఆదర్శం కావడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గర్వపడాలిఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ఆశయాలను కార్యరూపం దాల్చింపచేయడమే మన వంతు బాధ్యత భావించాలిరాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...అపాయం ఉన్న లెక్కచేయకుండా దేశ సమగ్రతకు సమైక్యతకు దేశం కోసం రాజీవ్ గాంధీ గారు చేసిన సేవలు మరువలేనిది రాజీవ్ గాంధీ ప్రపంచ దేశాలలో భారతదేశం కూడా అగ్రగామిగా ఉండాలని కంప్యూటర్ యుగం సాఫ్ట్వేర్ యుగం గొప్పగా భారతదేశం ప్రపంచ దేశాలకు దీటుగా రాణిస్తుంది అంటే ఆనాడు రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గొప్ప ఆలోచనతోని కంప్యూటర్ యుగం యొక్క వ్యవస్థను సంస్కరణ చేయడం జరిగింది సాఫ్ట్వేర్ యొక్క వ్యవస్థను అప్పుడే గుర్తించారురాబోయే రోజులలో భారతదేశ దేశాలకు దీటుగా ఉండాలని అదేవిధంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ఆ కమ్యూనికేషన్ వ్యవస్థతో భారతదేశం అగ్రగామిగా ఉన్నదిగ్రామీణ ప్రాంతం స్థానిక ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచ్లకు పూర్తిగా అధికారాలు ఉండాలి కేంద్రం ద్వారా వచ్చే నిధులు నేరుగా గ్రామపంచాయతీ వరకు నిధులు నేరుగా వెళ్లాలని చట్టాన్ని చేసి అధికారమిచ్చిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ బి ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ గారుఇందిరా గాంధీ గారు రాజీవ్ గాంధీ గారు ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివి ఆరోజు భారీ నీటిపారుదల ప్రాజెక్టులు భారతదేశ ప్రజలకు రైతాంగానికి గొప్ప గొప్ప ప్రాజెక్టులు శ్రీశైలం , శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులు రూపకల్పన చేసిన గొప్ప నాయకులుఇందిరా గాంధీ గరీబ్ హటావో రాజీవ్ గాంధీ యువతకు ఆదర్శంగా కంప్యూటర్ వ్యవస్థను ఇతర దేశాలకు దీటుగా భారతదేశం ఉండే విధంగా రూపకల్పన చేశారుఅ ఖిల భారత కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉండే విధంగా రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

# వరదల్లో గల్లంతు అయి మరణించిన కుటుంబాలను పరామర్శ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని టి ఆర్ నగర్ 47, 48 వ వార్డులకు చెందిన హసీనా సమీనా ఆఫ్రిన్ మహిళలు మహారాష్ట్ర నుండి తిరిగి వస్తుండగా ఉద్గిర్ జిల్లా కేంద్రం సమీపంలో వరదల్లో గల్లంతు అయి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను బుధవారం. రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డిలు ప్రమర్శించారు.రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లడుతూ...దైవ క్షేత్ర దర్శనాలకు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం ఉన్నారుమరణించిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే సహాయంతో పాటు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఆర్థిక సహాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం భవిష్యత్తులో కూడా ఈ కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారుబాబుకు మెరుగైన వైద్యం అందిస్తాం అని తెలిపారుమరణించిన కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. వారు చిరు



వ్యాపారాలు చేసుకోవడానికి మైనార్టీ వెల్ఫేర్ నుండి రుణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారుమరో మహిళ ఆచూకీ కోసం అక్కడి అధికారులతో మాట్లాడి తొందరలోనే ఆ మహిళ ఆచూకీ కూడా తెలిసే విధంగా చర్యలు చేపడతామని రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు వారి కుటుంబాలకు హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా రవి , తిరుపతి ,సిరాజ్ , నాగేంద్ర తదితర నాయకులు ఉన్నారు

# దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన రాజీవ్ గాంధీ

**ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** భారతదేశం లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి గా ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చారని, దేశ అభివృద్ధి లో ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లు అన్నారు.పట్టణంలో డిపో వద్దగల భారత మాజీ ప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం పూల మాలలు వేసి,ఘన నివాళులర్పించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ..రాజీవ్ గాంధీ దూరదృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపేలా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని,దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మాట్లాడుతూ..దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికి,శాస్త్ర సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి,దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపి దేశసేవలో ప్రాణాలు కోల్పోయిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.యువతను రాజకీయాలలో ప్రోత్స హించాలన్న లక్ష్యంతో 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందని వారి సేవలను కొనియాడారు. ఈకార్య క్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,మెట్పల్లి మండల



అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, పొట్ట రాజేశ్వర్, పూదరి నర్సాగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ రాజా రాజారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పల్లికొండ శేఖర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,పల్లికొండ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్, నాయకులు సురేష్ ,బుర్ర మహేందర్, ముఖీమ్, జాకీర్, ప్రసాద్, బొడ్డు ఆనంద్, షకీల్, ఎల్లేష్, మనీ,బన్నీ,ఈశ్వర్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# పసుపు పంటను ఎన్సిడెక్స్ నుంచి తొలగించాలి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం.**



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** పసుపు పంటను ఎన్ సి డెక్స్ కమోడిటి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం అన్నారు.పట్టణంలోని జువ్వాడి భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత సీజన్ లో పసుపు పంట ఎన్ సి డెక్స్ లో ఉండడం వల్ల చాలా వరకు అవకతవకలు బయట పడ్డాయని, పసుపు పంట ఎన్ సి డెక్స్ లో ఉండడం వల్ల కార్పొరేట్ శక్తులు లాభపడి, రైతులు చాలా వరకు నష్ట పోవడం జరిగిందని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చేయడం జరిగిందని,సెబీ చర్యలు తీసుకుని పసుపు పంటను ఎన్ సి డెక్స్ నుంచి తొలగించి రాబోయే సీజన్లో రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఈసమస్యను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్రం సుగంధ ద్రవ్యాల మంత్రి దృష్టికి తీసుకోని వెళ్లి తక్షణమే ఎన్ సీ డెక్స్ నుంచి పసుపు పంటను తొలగించే విధంగా చేయాలనీ డిమాండ్ చేసారు.కొన్ని గోదాములలో అధికారులు,కార్పొరేట్ వ్యాపారులు కుమ్మక్కై వారు దాదాపు 6 లక్షల బస్తాల వరకు నాసిరకం పసుపు పెట్టి మోసం చేసారని,నాణ్యమైన పసుపు పంటను అందించే రైతులకు మంచి గిట్టుబాటు ధర అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.ఈసమావేశంలో కాంగ్రెస్ నాయకులు చిలివేరి దిలీప్ గౌడ్,వాసుదేవ్,ఎల్లయ్య,భరత్,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి రిమాండ్

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణం లోని తాళ్ల చెరువు ప్రాంతంలో రాత్రి 10 గంటల సమయంలో మద్యం మత్తులో ఉన్న యువకులను అల్లరి చేయవద్దన్న బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ లపై దాడి చేసిన వ్యక్తిని రిమాండ్కు తరలించినట్టు మెట్పల్లి డిఎస్పీ అల్లూరి రాములు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి కొందరు మద్యం మత్తులో తూలుతూ అసభ్యకరంగా కేకలు వేస్తూ చాలా ఇబ్బందికరంగా ప్రవర్తిస్తున్నారని "100" డయల్ చేయగా, విధుల్లో ఉన్న బ్లూ కోట్ సిబ్బంది గంగాధర్, జాహీద్ లు ఆ ప్రాంతానికి చేరుకొని అక్కడి నుండి వెళ్లాలని న్యూసెన్సు చేయొద్దని ఆ యువకులతో చెప్పారు. అక్కడే మద్యం సేవిస్తున్న మహమ్మద్ యాసిన్ అనే వ్యక్తి విధుల్లో ఉన్న బ్లూ కోట్ సిబ్బంది గంగాధర్, జాహీద్ అనువారిపై దాడి చేసి గాయ పరిచినాడు. కానిస్టేబుల్ గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఎం.చిరంజీవి ఆ వ్యక్తి మహమ్మద్ యాసిన్ పై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టి, బుధవారం అతనిని అరెస్ట్ చేసి, జుడిసియాల్ మేజిస్ట్రేట్ కోరుట్ల ముందు హాజరు పరచగా, అతనికి 14 జ్యుడీషియల్ రిమాండ్ విధించి నట్లు తెలిపారు. మహమ్మద్ యాసిన్ పై గతం లో రెండు హత్య ప్రయత్నం కేసులు ఉండగా, అతని పై రౌడి షీట్ తెరిచినట్లు తెలిపారు. ఎవరైనా చట్ట పరమైన విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది యొక్క విధులకు ఆటంకపరిచి, దాడులు చేస్తే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసు కోబడుతాయని, వారిపై రౌడి షీట్ కుడా ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

# దళిత బంధు లబ్ధిదారుల అరెస్టులు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

బుధవారం రెండో విడత లబ్ధిదారులు ఆందోళన చేయడానికి వచ్చిన దళిత బంధు లబ్ధిదారులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని దళిత బంధు సాధన సమితి సభ్యులు కొలుగూరి సురేష్, మహంకాళి నరేష్ లు అన్నారు. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత బంధు రెండవ విడత నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్దా ధర్నా చేయాలని దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో బాధితులకు పిలుపునివ్వడంతో పోలీసులు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో దళిత బంధు లబ్ధిదారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో వారు మాట్లాడుతూ మే 25న అధికారులు గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టారు కానీ మూడు నెలలు గడుస్తున్న కనీసం 300 మందికి కూడా నిధులు మంజూరు చేయడం లేదు అని అన్నారు. ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తూ దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. గతంలో హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం కలిపి సుమారు 44 మంది క్లస్టర్ ఆఫీసర్లను నియమించి యూనిట్ వెరిఫికేషన్ చేసి ఆన్ లైన్ చేశారు. దానిని ఇప్పుడు పరిగణలోకి తీసుకోకుండా మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్లను నియమించి యూనిట్ వెరిఫికేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున దళితబంధు లబ్ధిదారులు ఆందోళనకు గురవు తున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి యూనిట్ వెరిఫికేషన్ ప్రక్రియ లేకుండా స్పెషల్ ఆఫీసర్లు లేకుండా కేవలం ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ ల ద్వారా డైరెక్ట్ గా ఈడి ఆఫీస్ కి వెళ్లే విధంగా కలెక్టర్ ఆదేశాలు జారి చేయాలని అన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని సుమారు 5000 కుటుంబాలతో ఆందోళన కార్యక్రమాలు చేయడానికి వెనకడుగు వేయమని అన్నారు. పోలీసుల అదుపులో దళితబంధు సాధన సమితి సభ్యులు కొలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, గాజుల కుమార్, ఇనుగాల బిక్షపతి, ఎల్కపల్లి ఉదయ్ కుమార్, అకినపల్లి నరేష్ లు ఉన్నారు.



# మెట్‌పల్లి వార్త



## రహదారులపై వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు

**ఎస్.ఐ కిరణ్ కుమార్.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పట్టణ పరిధిలో రహదారులపై చిరు వ్యాపారాలు నిర్వహించడం వల్ల ప్రజలకు,ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుందని,రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మెటుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ అన్నారు.మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తో కలిసి పోలీసులు రోడ్లపైన వాహనాలు నిలపడం,ట్రాఫిక్ రూల్స్ పాటించని దుకాణదారులకు, అరటిపండ్ల దుకాణదారులకు, మక్కెన్లు అమ్మేవారికి,ఫుట్ పాత్ లపై దుకాణాలు పెట్టి,పట్టణానికి వచ్చి పోయే ప్రజలు ఇబ్బంది పడుతున్నందున వీరందరికి బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..షాప్ యజమానులు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త పారవేస్తే జరిమానా విధించబడునని,పట్టణంలో ఓ రెస్టారెంట్ యజమాని ఈరోజు షాపు ముందర రోడ్డుపై చెత్త పోసినందున అతనికి 2000 జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.కొన్ని షాపులు రోడ్లపై వచ్చినందున షాపులను వెనుకకు జరపడం జరిగిందని,ఆటో యజమానులు ఆటోలను రోడ్లపై పెట్టకుండా వెనుకకు జరిపి పెట్టుకోవాలని అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,పున్నం నాయక్, పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు పట్టణంలోని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో జయంతి వేడుకలను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఘనంగా నిర్వహించారు సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూరదృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపేలా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని దేశ ప్రజల హృదయాల్లో రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికి శస్త్ర,సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపి, దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన మహనీయుడు, విజినరీ నాయకుడు రాజీవ్ గాంధీ అన్ని పేర్కొన్నారు, యువతను రాజకీయాల్లో ప్రోత్స హించాలన్న లక్ష్యంతో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, పరశురామ్, సల్మాన్ ఖాన్,సమీర్ సర్కార్, కోయల్కర్ చిరంజీవి,చరణ్, అడ్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వయ్యారి భామ ప్రమాదకర కలుపు మొక్క

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో మండ్నలలోని పొత్తూరులో వయ్యారిభామ కలుపు మొక్క నిర్మూలన మీద మహాత్మా జ్యోతిబా ఫూలే మహిళా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. వయ్యారిభామ అనే పేరు కలిగిన ఈ మొక్క అత్యంత ప్రమాదకరమైన కలుపు మొక్క అన్నారు. అత్యంత సులభంగా వ్యాపిస్తూ,ఏపుగా పెరిగి పంట పొలాలను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు.దీంతో పంట దిగుబడి గణనీయంగా తగ్గుతుందని అంతేకాక ప్రజల మరియు పశువుల ఆరోగ్యం పైన కూడా అధికమైన దుష్ప్రభావం



చూపిస్తుందని తెలిపారు.పంట పొలాల్లో మొలకెత్తిన వయ్యారిభామను గ్రామంలో సామూహికంగా పూత పూయకముందే వేర్లతో సహా పీకి బురదలో తొక్కేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాల విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు.

# యూరియా కొరత నిరసిస్తూ రైతుల ధర్నా

గంభీరావుపేట, ప్రభాతవార్త

:యూరియా కొరత నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారము రైతులు ధర్నా నిర్వహించారు. నాట్లు పూర్తయిన ఎరువులు పంపిణీ జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిరక్ష్య వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణం రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ మారుతి రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కొరత నివారణకు చర్యలు తీసుకొని యూరియా అందించనున్నట్లు వివరించడంతో రైతులు శాంతించి ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రైతులతో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# పేదింటి బిడ్డకు డాక్టరేట్ పట్టా

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ మంగళవారం డాక్టరేట్ పట్టా పొందారు.గ్రామానికి చెందిన ఎగుర్ల లచ్చవ్వ బాలయ్య ల చిన్న కుమారుడు ఎగుర్ల కిషన్ చిన్నప్పటి నుండి చదువుపై మమకారం ఎక్కువ.ప్రభుత్వ పాఠశాలల్లో కష్టపడి చదివి డాక్టరేట్ అందుకున్న కిషన్ ఉస్మానియా యూనివర్సిటీలో స్టాక్ ఎక్సచేంజిల కోసం అభివృద్ధి లక్ష్యాలు అనే టాపిక్ పై పి హెచ్ డి పూర్తి చేశారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవములో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణణ్, వైస్ చాన్సలర్ కుమార్ చేతుల మీదుగా పట్టా పొందినట్లు కిషన్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతం నుండి డాక్టర్ పట్టా పొందడం గర్వంగా ఉందని కిషన్ పేర్కొన్నారు.పేదింటి బిడ్డ కిషన్ కు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా రహీం ఖాన్



పేట ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న గోవత్రి రాగమాలిక కూడా పి హెచ్ డి పట్టా పొందారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారము గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలానికి చెందిన కడమంచి వెంకటి (53) వ్యక్తి స్కూటీ పై మండల పరిధిలోని సముద్ర లింగాపూర్ గ్రామానికి వెళ్లి తిరిగి తన స్వగ్రామమైన పల్వంచ మర్రి కి వెళుతుండగా పెద్దమ్మ స్టేజి వద్ద ఎదురుగా షిఫ్ట్ డిజైర్ కారు స్కూటీని ఢీ కొట్టింది. తీవ్ర గాయాలై రోడ్డుపై పడి ఉన్న వెంకటి బంధువులకు అక్కడున్న ప్రయాణికులు సమాచారము అందించారు. గాయపడ్డ వ్యక్తిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కారు డ్రైవర్

# రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి

ప్రభాతవార్త కోనారావుపేట



యువత రాజీవ్ గాంధీ ఆశయాలనుకొనసాగించాలని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మాజీ సర్పంచ్ చందనగిరి గోపాల్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికినఆధునిక భారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రదాత, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు పాటుపడాలని ఆయన దేశ అభివృద్ధి కోసం పాటుపడి ప్రాణాలను కోల్పోయాడని ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మాందాల లింబయ్య , ప్రభాకర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు రాస రవీందర్ రెడ్డి , నాయకులు ధర్మయ్య భగవంతరెడ్డి గొట్టె రవీందర్ మధుకర్ రెడ్డి నిత్యానందం అనిల్ రెడ్డి అంజి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త కోనారావుపేట



సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడు తూ... సెల్ ఫోన్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్నీ అనర్థాలు కూడా ఉన్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులై సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి సాగుకుపాల్పడినా, రవాణా చేసినా మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్కి అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగాఉన్నామని వారు తెలిపారు. యువత ఎక్కువ మంది మత్తుపానీయాలకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ప్రాణాలువదులుకుంటున్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని, అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని సూచించారు. చదువుకోవాల్సిన వయసులో బెట్టింగ్లు కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారన్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారన్నారు. రుణయాప్ ను ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు




# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కృష్ణాష్టమి వేడుకల్లో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు గోపికలు,కృష్ణులుగా వేషధారణలు వేసి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్,పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణిమ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ టోనీ ఆధ్వర్యం లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించి మండల కాంగ్రెస్ నాయకులు జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ భారత దేశ మాజీ ప్రధాని,భారత రత్నా,ఐటీ రంగ నిపుణుడు రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.దేశం కోసం చివరి శ్వాస ఉన్నంత వరకూ సేవలను చేశారని స్మరించుకున్నారు.రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గురుకుల పాఠశాల నూతన కమిటీ ఎన్నిక



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం బద్దేనపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నూతన పేరెంట్స్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా గుగ్గిళ్ళ మమత,వైస్ చైర్మన్ బంటు బాబు,ప్రధాన కార్యదర్శి గా ఏనుగుల రమణ,కార్యదర్శి గా కులేరి కిషోర్ కుమార్,కోశాధికారి గా కొంపెల్లి శ్యామ్,పబ్లిసిటీ గా గుడిసె గంగయ్య,కమిటీ సభ్యులు..కనకయ్య,లచ్చయ్య,ప్రభాకర్,దేవదాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

# వికలాంగుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలంలోని దాచారం గ్రామానికి చెందిన కరకవేణి రాజు అనే వికలాంగుడికి ఉస్మానియా యూనివర్సిటీ వికలాంగ జె ఏ సి నాయకులు చంద్ర శేఖర్ యాదవ్ బుధవారం 8 వేల 800 నగదు అందించారు.రాజు భార్య లక్ష్మి విద్యుత్ షాకుతో మరణించగా ఇద్దరు పిల్లలు వరుణ్, వైష్ణవి లు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు.అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కూడా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మారవేణి రాజు,రగుడ కనకయ్య,గజ్జెల రాజమల్లు,నరికే మల్లేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సెర్ప్ కార్యక్రమాల్లో ముందంజలో ఉండాలి

### జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రఘువరన్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా లో సెర్ప్ కార్యక్రమాలకు సంబందించి అన్ని అంశాల్లో ముందంజ లో ఉండాలని, అందుకోసం సెర్ప్ సిబ్బంది జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి వరకు అలాగే జిల్లా సమాఖ్య మండల సమాఖ్య గ్రామ సమాఖ్య ల సభ్యులు కూడా కృషి చేయాలనీ జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు బుధవారం రోజున జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య సమావేశంలో అయన మాట్లాడుతు సంఘాలలో లేని వారిని గుర్తించి సంఘాలలో చేర్పించాలని సాధారణ సంఘాలు దివ్యంగ సంఘాలు వయోజన మహిళా సంఘాలు కిశోర బాలికల సంఘాలు వంద శాతం ఏర్పాటు చేయాలనీ అన్నారు బ్యాంక్ లింకేజి స్త్రీనిధి రుణాలు నాన్ ఫామ్ ఫామ్ కార్యక్రమాలు టాస్ఉల్లాస్ కార్యక్రమాలు ఓపెన్ స్కూల్ పరీక్ష లు తదితర అంశాలపై చర్చించారుఈ సమావేశం లో డీపీఎం లు విజయభారతి రమేష్ ఎస్. ఎన్. ఆర్ యం. రామ్ నారాయణ జిల్లా ఎపియం లు వి.గంగాధర్ హుస్సేన్ సి.సి. సత్యనారాయణ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజన కార్యదర్శి ఆమని కొశధికారి హరిత భాగ్య 18మండలాల అధ్యక్షురాళ్లు తదితరులు హాజరయ్యారు

## దహన సంస్కాలకు ఆర్థిక సహాయం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవాసమితి ఆధ్వర్యంలో. సొంత నివాసం లేని నిరుపేద కుటుంబంలో ఎవరైనా మరణిస్తే. దహన సంస్కాలకు ఆర్థిక సహాయం తో పాటు. నిత్యవసర కిరాణం సరుకులు, అందించడం కొరకు మన జగిత్యాల జిల్లాలో ఒక స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పినాము బుధవారం రోజున. ఉదయము నిరుపేద కుటుంబానికి చెందిన మంచినీళ్ళ వాడకు చెందిన శ్రీ లైసెట్టి గంగారాజం గారి. కుమారుడు. లైసెట్టి. శ్రవన్ దహన సంస్కాలకు స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో.సేవా సమితి ద్వారా ఐదు వేల ఆర్థిక సహాయం చేశారు, నిత్యవసర కిరాణసామాను, అందించారు ఇట్టి సేవా కార్యక్రమంలో జరిగింది శ్రీ.భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవాసమితి అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు. మానపురి శ్రీనివాస్. పద్మశాలి సేవా సంఘం మాజీ. కోశాధికారి కొక్కుల సుదర్శన్ కర్నాల ప్రవీణ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలను పరామర్శించి తక్షణ సహాయం అందించిన అడిషనల్ కలెక్టర్ లత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

మహారాష్ట్రలో వరదల్లో చిక్కుకొని మృతి చెందిన మృతులకు ప్రభుత్వం తరఫున ఎక్స్గ్రేషియా అందించేందుకు ప్రతిపాదనలు పంపిస్తామని అడిషనల్ కలెక్టర్ శ్రీలత తెలిపారు జగిత్యాల తారక రామారావు నగర్ బుధవారం రోజున వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం తక్షణ సాయం కింద ముగ్గురి కుటుంబాలకు ఒక్కొక్కరికి 3వేల రూపాయలు నిత్యవసర సరుకులు అందించారు రూరల్ తహశీల్దార్ అరుణ్ కుమార్ మండల గిర్దావర్ భూమయ్య శ్రీను రాజేందర్ పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరు జీవిత బీమా కలిగి ఉండాలి

### ఘనంగా టాటా ఏఐఏ సంకల్ప ర్యాలీ

### 100 మీటర్ల పొడువాటి జాతీయ జెండాతో ఘనంగా తిరంగా ర్యాలీ

### ప్రతి ఇంటా జాతీయ జెండా.. ప్రతి ఒక్కరికి జీవిత బీమా

### బ్రాంచ్ క్లస్టర్ హెడ్ ఎస్. రామకృష్ణారెడ్డి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి ఒక్కరు జీవిత బీమా కలిగి ఉండాలని బ్రాంచ్ క్లస్టర్ హెడ్ ఎస్. రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో బుధవారం జీవిత బీమా ఏజెంట్లు, ఉద్యోగులు భారీగా సంకల్ప ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మీటర్ల పొడువాటి జాతీయ జెండాను ప్రదర్శిస్తూ జగిత్యాల పట్టణంలోని ప్రధాన వీధుల గుండా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ క్లస్టర్ హెడ్ ఎస్. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జీవిత బీమా పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష ్యంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు."దేశభక్తి ఉన్న ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఉండాలి.. కుటుంబాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరికీ జీవిత బీమా తప్పనిసరి"ఉండాలని ఉద్దేశంతోనే ర్యాలీ చేసినట్లు తెలిపారు. కుటుంబ పెద్దగా మనపై ఆధారపడిన మన కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలవడానికి ప్రతి ఒక్కరు జీవిత బీమా కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండి జీవిత బీమా పాలసీలు తీసుకోవాలని తెలిపారు. టాటా ఏఐఏ జీవిత బీమా లో ప్రజల అవసరాలకు తగినట్లుగా అద్భుతమైన సరికొత్త పాలసీలు ఉన్నాయని ప్రజలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ ర్యాలీలో 100 మీటర్ల జాతీయ పతాకాన్ని పట్టుకుని, సుమారు 200 మంది సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ టాటా ఏఐఏ ఆఫీసు నుండి ప్రారంభమై టవర్ సర్కిల్, తహసీల్దార్ చౌరస్తా గుండా కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ మహేష్, లీడర్లు సృజన్, గూడెల్లి రాజు, రాగల రాజేందర్, బాపురెడ్డి, పవన్, అనిల్, రవికుమార్, లావణ్య, జయంతి, హరీష్, సాయికృష్ణ, అడ్వైజర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున మండల పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు చిత్రపటానికి పూలమాలలు వేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిపాల్ రెడ్డి కేడిసిబి మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు చంద్రమోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ ప్రసాద్, నాయకులు స్వామి, కిషన్ రెడ్డి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.






## అవకాశాలను వినియోగించుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

### ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బుప్పరాతి నారాయణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇంటర్ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకుని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను బుధవారం నారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. అధ్యాపకులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. నూతనంగా అమలుపరుస్తున్న ఫిజిక్స్ వాలా తరగతులను వినియోగించుకోవాలని, ప్రతి శనివారం కళాశాలల్లో నిర్వహిస్తున్న విద్యా, వైజ్ఞానిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని స్టేజిఫియర్ ను తొలగించుకోవాలని అన్నారు. క్రీడా కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజిలకు రూ. 10 వేల చొప్పున మంజూరు చేయడం జరిగిందని నోడల్ అధికారి పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధమైన కృషితో స్వల్పకాలిక లక్ష్యాలను నిర్దేశించుకుంటూ దీర్ఘకాలిక గమ్యాలను చేరుకోవాలి అన్నారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్, అధ్యాపకులు తిరుపతి, తిరుపతిరెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో సంకల్ప ర్యాలీ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :




జీవిత బీమా అవగాహన పెంపొందించే ఉద్దేశంతో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో సంకల్ప ర్యాలీ ని జగిత్యాల పట్టణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ క్లస్టర్ హెడ్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశభక్తి ఉన్న ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఉండాలి కుటుంబాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరికీ జీవిత బీమా తప్పనిసరి అన్నారు.ఈ ర్యాలీలో 100 మీటర్ల జాతీయ పతాకాన్ని మెరుపుగా పట్టుకుని, సుమారు 200 మంది సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ర్యాలీ టాటా ఏఐఏ ఆఫీసు నుండి ప్రారంభమై టవర్ సర్కిల్, తహసీల్దార్ చౌరస్తా, కొత్త బస్టాండ్ ర్యాలీ తీశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ లెంకల శ్రీకాంత్,మేనేజర్ ఆవునూరి మహేష్,లీడర్లు సృజన్, గూడెల్లి రాజు, రాగిల్ల రాజేందర్, బాపురెడ్డి, పవన్, అనిల్, రవికుమార్, లావణ్య, జయంతి, హరీష్, సాయికృష్ణ, గంగాధర్, శ్రీనివాస్,అడ్వైజర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి పంచి పెట్టారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్ర రామచంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆసాది హరీష్ ,మండల ప్రధాన కార్యదర్శి చేకుట శేఖర్ , మాజీ ఎంపీటీసీ ఎండి ఇబ్రహీం, సత్యం రెడ్డి, కొక్కు ఉపేందర్, అశోక్ సత్యనారాయణ, జలంధర్ మైపాల్ రెడ్డి, బాదినేని లక్ష్మీ ్మ నారాయణ, స్వామి, బేరా మహేష్ మండల నాయకులు పాల్గొన్నారు



# పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి : కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

వివిధ ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్య సాధనలో ఆర్థిక పరమైన అంశాల్లో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు,జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ,పీఎం జి.పి.వై. రుణాలు,ఎస్సీ,బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ఆర్థికమద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి జూన్ 2025 నెల వరకు రూ.4314.88 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం మరియు వ్యవ సాయ అనుబంధ రంగాలకు గాను రూ. 1591.41




కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1186.38 కోట్లు,విద్యా రుణాలకు రూ.3.38 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.57.24 కోట్లు, స్వయం సహాయక సంఘాల రుణాలు రూ.258 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 1218.47 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 30.06.2025 వరకు 32.12 శాతం పూర్తయిందని,పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు.యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు.జిల్లా లో ప్రధాన మంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.



ప్రస్తుతం జూలై 1వ తేదీ నుండి జన సురక్ష శిబిరాలు కరీంనగర్ జిల్లాలో ప్రతిగ్రామంలో నిర్వహిస్తున్నారని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు స్కీమ్ లలో చేరాలని సూచించారు. జిల్లాలోని సుమారు 2800 మంది మున్సిపల్ కార్మికులు మల్టీపర్పస్ వర్కర్లను ఈ బీమా లో చేర్పించామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న చిరు ఉద్యోగులను ఈ స్కీములలో చేర్పించాలని సూచించారు.జీరో బ్యాలెన్స్ ఖాతాలు,ఇతర పొదుపు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు ఆధార్కార్డ్, పాన్కార్డ్ వివరాలు బ్యాంకులో సమర్పించి రీ కేవైసీ చేసుకోవాలని సూచించారు. 15సంవత్సరాలు దాటిన, దివ్యాంగులు వయోవృద్ధులకు ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, వీరికి ఖాతాలు ప్రారంభించేందుకు బ్యాంకులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్.బి.ఐ అధికారి తాన్య,నాబార్డ్ డీడీఎం జయ ప్రకాష్, ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్, టీజీబి ఆర్ఎం బాలనాగు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నేరాలపై అవగాహన

**అసాంఘిక కార్యకలాపాల సమాచారం అందించాలి**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**



చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో బుధవారం రోజున (ఏ హెచ్ టి యు) మానవ అక్రమ రవాణా యూనిట్ ఇంచార్జి ఎస్సై సురేందర్ బృందం మానవులను అక్రమంగా తరలించడం గురించి, సెక్సువల్ అరాస్మెంట్,భిక్షాటన చేయించడం,పిల్లలతో లేబర్ పనులు చేయించడం,అవయవాల దోపిడీ,చైల్డ్ మ్యారేజ్, సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై సురేందర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణను కలిగి ఉండి భావి భారత పౌరులుగా తయారు కావాలని, మండలంలో జరిగే అసాంఘిక కార్యకలాపాల సమా చారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. ఇందులో సుమారుగా 200 మంది విద్యార్థులు, ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, సోషల్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు రాములు, ఏ సురేందర్ , ఎస్ కే. ఆసిఫ్ అలీ, పరశురాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల ఆర్థిక సహాయం

**రఘు కుటుంబానికి రూ. 34500 అందజేత**

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పోచంపల్లి గ్రామానికి చెందిన ఎర్రల రఘు వర్ధన్ అనే యువకుడు విద్యుత్ శాఖ కాంట్రాక్టు ఉద్యోగి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు . బుధవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ . 34500 రూపాయల ను ఆర్థిక సహాయంగా అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన విద్యుత్ శాఖ ఉద్యోగులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగుల సంఘం సర్కిల్ అధ్యక్ష కార్యదర్శులు,ఉబ్బని కిరణ్ కుమార్, ఆరెపల్లి శ్యామయ్య రూరల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు ఇల్లందుల రత్నం, జాడి తిరుపతి ,టౌన్ డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శులు మద్దెల రవీందర్, మల్యాల జితేందర్ ,కామాద్రి రాంగోపాల్, మద్దెల శ్రీనివాస్,చిట్యాల శంకర్, జాడి కిషన్, గోదారి కుమార్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం సర్వే

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని కేసీఆర్ కాలనీ, సాయి నగర్, ఆర్టీసీ కాలనీ తదితర ఏరియాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం సర్వే నిర్వహించారు. గత 25 సంవత్సరాల నుంచి ఇక్కడ జీవనం కొనసాగిస్తున్నామని, ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుందరమైన బిల్డింగులు ఉన్న దగ్గర మాత్రమే రోడ్లు వేశారని, తమ లాంటి పేద ప్రజలు నివసిస్తున్న కాలనీలకు గల్లీ రోడ్లు గాని, మెయిన్ రోడ్లు గాని ఇప్పటికీ వేయని పరిస్థితి ఉందని, డ్రైనేజీ వ్యవస్థ బాగాలేని పరిస్థితులలో జీవనం కొనసాగిస్తున్నామని, మంచినీళ్ల సమస్యను ఎదుర్కొంటున్నామని ప్రజలు నాయకకుల దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఈ సంసదసర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మెండే శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల వద్దకు వెళ్లడం జరిగిందని, తమకు తెలిపిన సమస్యలన్నింటిని



అధికారుల దృష్టికి, పాలకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి రోడ్లు వేసి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆరేపల్లి రాజమోళి, టి.రాజేశ్వర చారి, నంది నారాయణ, సాయి నగర్ కాలనీవాసులు బాలయ్య, జంపయ్య, ఎండి.అస్లాం, ఉమారాణి, తదితరులున్నారు.

# కరీంనగర్ వార్త

## చేతివ్రాత పోటీల నమోదు ప్రక్రియ

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**



జిల్లా పాలనావిభాగం, విద్యాశాఖ,పారమిత విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఉద్యోగులకు,ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించనున్న జిల్లాస్థాయి ఆంగ్ల చేతివ్రాత పోటీల నమోదు ప్రక్రియ ఆగష్టు 21 వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు తెలిపారు. చేతివ్రాత పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న వారు ఆగష్టు 21 నుండి ఆగష్టు 31,2025 లోపు వివరాలను సమర్పించి నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. ఈ పోటీలను సెప్టెంబర్ 7న కరీంనగర్ లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం గురించి ఏమైనా సందేహాలు ఉంటే 8686080005 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## యూరియా కొరత పై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



ఆగస్టు 20 తిమ్మాపూర్ మండలం నూస్తులాపూర్ గ్రామంలో బుధవారం రైతులకు తగినంత యూరియా అందించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి రామకృష్ణా రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే రైతులు అందరికీ యూరియా అందించకపోతే ఉద్యమం చేపడుతామని కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలను హరిగోస పెడుతుందని ప్రజల ఉసురు మంచిది కాదని అగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ వైఖరిన నిరసిస్తూ ధర్నా చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగల ఏకానం దం, రావుల రమేష్ తో పాటు నాయకులు,కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు యువ రైతు బలి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండలం సుందంగిరి గ్రామానికి చెందిన మెడబోయిన రమేష్ (38) అనే యువ రైతు పాము కాటుతో బుధవారం రోజున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం రోజు వారి లాగే తమ స్వంత వ్యవసాయ పనుల నిమిత్తం కూరగాయలు తెంపుతుండగా ప్రమాదవ శాత్తు పాము కాటు వేసింది. కొన్ని గంటల తర్వాత పాము కుట్టిన లక్షణాలు కనిపించడంతో చికిత్స నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే లోపే మరణించినట్లు తెలిపారు. మృతుడికి భార్య రజిత ఇద్దరు సంతానం కూతురు అశ్విత, కొడుకు శ్రీనాథ్ ఉన్నాడు. పాము కాటుకు బలి అయిన పేద యువ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్ సాయికృష్ణతెలిపారు.

# జమ్మికుంట విచ్చలవిడిగా తాగునీటి వ్యాపారం

కొరడ జులిపించిన మున్సిపల్ అధికారులు..
వాటర్ ప్లాంట్ సీజ్..
30వాటర్ ప్లాంట్‌లకు ఎలాంటి
అనుమతులు లేవు..
చర్యలకు ప్రజల డిమాండ్





**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** అనేక సంవత్స రాలుగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పరిధిలోని 30వార్డులలో పుట్టగొడుగుల్ల పుట్టుకొచ్చిన మినరల్ వాటర్ ప్లాంట్స్ యాజమాన్యాలు తాగునీటి శుద్ధికి తిలోదకాలు ఇచ్చి విచ్చలవిడిగా నీళ్ల వ్యాపారం చేస్తూ ప్రతియేట లక్షలాది రూపాయలు గడిస్తూ పురుగులు పడ్డ నీటితో ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారని పలువురు పట్టణ వాసులు మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఒక్కసారిగా మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, సానిటరీ సిబ్బంది పట్టణంలోని మినరల్ వాటర్ ప్లాంట్‌లపై ఆకస్మిక దాడులు చేసారు. పట్టణంలోని జయశ్రీ వాటర్ ప్లాంట్, మణిజ్యోతి వాటర్‌ప్లాంట్‌లలో తనిఖీలు నిర్వహించగా, నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి ఎంతమాత్రం శుభ్రం లేకుండా నిల్వ ఉంచిన నీటిలో తోక పురుగులు తేలియాడుతూ దర్శనమిచ్చాయి. దీనితో ఆగ్రహం వ్యక్తం చేసిన కమీషనర్ అప్పటికప్పుడే జయశ్రీ వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేసారు. మణిజ్యోతి ప్లాంట్ యజమానిని 24గంటల్లో నియమాలు పాటించి, శుద్ధి చేసిన నీటిని అందించాలని లేనిపక్షంలో తీవ్రమైన చర్యలు ఉంటాయని కమీషనర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లడుతూ మున్సిపాలిటీ పరిధిలో వాటర్ ప్లాంట్ యజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వాటర్ ప్లాంట్ అనుమతులు పొందిన వారు ఏర్పాటు చేసుకున్న వాటర్ ప్లాంట్‌లోని క్యాన్‌లను ప్రతి 90రోజులకు ఒకసారి మార్చి వేయాలని, నీటిలో ఎంతశాతం క్లోరిన్ కలపాలో.. ఆరోగ్య శాఖ నిబంధనల మేరకు ప్లాంట్‌లో పనిచేస్తున్న వర్కర్లకు శిక్షణ ఇచ్చి వారిని నియమించుకోవాలని కమీషనర్ వివరించారు. క్యాన్‌లో పురుగులు ఉంటున్నాయని కమీషనర్ ఆవేదన వ్యక్తం చేసారు. పట్టణ ప్రజలు డబ్బులు ఇచ్చి శుద్ధి చేసిన తాగునీటిని కొనుగోలు చేయలే తప్ప.. డబ్బు ఇచ్చి రోగాలను తెచ్చు కుంటున్నామని, ఇటువంటి వాటర్ ప్లాంట్ యజమానులపై కొరడ జులిపిస్తామని కమీషనర్ హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలో 25వాటర్ ప్లాంట్‌లు ఉన్నాయని, ఇందిరాగనర్ పరిసర ప్రాంతాలలో మరికొన్ని వాటర్ ప్లాంట్‌లు ఉన్నాయని పట్టణంలోని అన్ని వాటర్ ప్లాంట్‌లను తనిఖీ చేస్తామని కమీషనర్ అన్నారు. పట్టణంలో వివిధ రంగాలలోని షాపులు నడుపుతున్న వారి లైసెన్స్‌లు ముగిసినప్పటికి రెన్యూవల్ చేసుకోవడంలో షాపుల యజమానులు ఆలసత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. మరికొన్న వాటర్ ప్లాంట్‌లలో లిక్విడ్ క్లోరిన్‌కు బదులుగా బ్లీచింగ్ పౌడర్ కలుపుతున్నారని కమీషనర్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ వర్షాకాలంలో ప్రజలు ఎల్లప్పుడు మిషన్ భగీరథ నీటిని, వాటర్ ప్లాంట్‌లలో కొన్న నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగాలన్నారు. తక్షణమే వాటర్ ప్లాంట్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకొని వారు చేసుకోవాలని, బిఎస్ఐ సర్టిపై ఉన్న క్లోరిన్‌ను మాత్రమే కలపాలన్నారు. ప్రజలకు హానీ కల్గించే వాటర్ ప్లాంట్‌లను తక్షణమే సీజ్ చేస్తామని షాపుల యజమానులపై కేసులు నమోదు చేయిస్తామని కమీషనర్ హెచ్చరించారు. అనంతరం ఆ పక్కనే ఉన్న గణేష్ హోల్‌సేల్ కిరణషాపును తనిఖీ నిర్వహించారు. అందులో అమ్మే వస్తువులు గడువు కాలం పరిశీలించి, బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడంపై షాపు యజమానిపై జురుమానా విధించారు. పట్టణంలో బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను షాపు యజమానులు వాడకుడదని పట్టణ ప్రజలు జమ్మికుంటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో సహకరించాలని కమీషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో..బిజెపికి బిగ్ షాక్..

సింగిల్‌విండో చైర్మన్‌తో పాటు నలుగురు
నేతలు..ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో
బిఆర్‌ఎస్‌లో చేరిక..



**జమ్మికుంట ప్రుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమం రాష్ట్ర సాధన కోసం ఉరుకలేస్తున్న ఆ రోజుల్లో 2004 నుండి 2023 వరకు నాటి కమలాపూర్.. నేటి హుజురాబాద్ నియోజక వర్గాలలో ఈటల రాజేందర్ బడుగు, బలహీన వర్గాల నేతగా నాటి టిఆర్ఎస్, నేటి బిఆర్ఎస్ పార్టీలో కేసిఆర్ తర్వాత రెండోవ క్యాడర్ నాయకునిగా రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పేరుగాంచిన ఉద్యమనాయకుడు మాజీ మంత్రి, ప్రస్తుత బిజెపి మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ హుజురాబాద్ కోటకు స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ మధ్య చోటు చేసుకున్న రాజకీయ రగడ బిజెపి పార్టీలో నీలి నీడలు కమ్ముకున్నాయి. దీనితో బిజెపి పార్టీ శ్రేణులు ఇంత కాలం ఈటల వెంట ఉండి అటు వైపుగా పరిగెత్తాలా..? బిఫాంలు అన్ని బండి చేతుల మీదుగానే అందుతాయన్న సంకేతాల మేరకు ఇటు వైపుగా పరుగెత్తాల అన్న మీమాంసలో ఇప్పటికి నిత్యం అనేక మంది బిజెపి పార్టీ నాయకులు ఐదు మండలాల నుండి కరీంనగర్‌కు బారులు తీరుతున్నారు. ఈ తరుణంలో 2021 మధ్యంతర ఎన్నికల కష్టకాలంలో ఈటల వెంట ఉన్న ఆయన అనుచరులు ఎన్ని ఆగచాట్లు ఎదురైన ఈటల రాజేందర్‌ను బిజెపి అభ్యర్థిగా గెలిపించుకున్నారు. అలాంటిది ఇప్పుడు హుజురాబాద్‌లో రాజకీయ సంకేతాలు మారిపోతున్నాయి. అందులో భాగంగానే హుజురాబాద్‌లో ఈటల కోటకు బీటలు పారుతున్నాయి. ఈటల రాజేందర్‌కు అత్యంత సన్నిహితుడైన కరుడు కట్టిన ఈటల అభిమాని జూపాక సింగిల్‌విండో అధ్యక్షులు అనుమల్ల శ్యాం సుందర్‌రెడ్డి, రాజపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ కట్కూరి కోమల్‌రెడ్డి, నిన్న, మొన్నటి వరకు ప్రభుత్వ ఉద్యోగిగా సేవలు అందించి, సామాజిక మాద్యమంలో విలేకరిగా కొనసాగిన కట్కూరి మల్లారెడ్డి, సీనియర్ బిజెపి నేత హనుమాండ్ల రాజిరెడ్డిలు బుధవారం హుజురా బాద్ పట్టణంలోని మల్లారెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుని, ఆ పార్టీలో చేరిపోవడంతో రాజకీయాలు ఒక్కసారిగా మలుపు తిరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20నెలల కాలంలోనే ఆ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు కాలగర్భంలో కలిపిపోయాయని, కేసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిందని, ఆయనే రానున్న రోజుల్లో కేసిఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర పగ్గాలు చేపడుతారని, హుజురాబాద్ నియోజకవర్గానికి యువనేత ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేస్తున్న కృషిని చూసి వారు బిజెపి పార్టీకి రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీలో చేరారని కౌశిక్‌రెడ్డి వెల్లడించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ప్రజలకోసం నేటి వరకు ఏం చేయలేక పోయిందని, హుజురాబాద్ అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని, సంక్షేమం కోసం ఆయన చూపుతున్న చొరవ, ఆయన నాయకత్వంలో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు సింగిల్‌విండో చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, మల్లారెడ్డి, కొమల్‌రెడ్డి, రాజిరెడ్డిలు అన్నారు. కౌశిక్‌రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని వారు తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శంతన్‌రెడ్డిలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.


# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తానాజీ వాకడే సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె కళాశాలకు సివిల్ మరమ్మతులు, విద్యుద్దీకరణకు 5 లక్షల 30 వేలు మంజూరైనందున, అట్టి పనులను పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ కు ఆమె పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపిడిఓ మెరుగు శ్రీధర్, ఎంపిఓ సురేందర్, కళాశాల అధ్యాపకులు, అధ్యాకులు ఉన్నారు.



# హుజూరాబాద్ వార్త



# ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

-- అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త:** ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు అందిపుచ్చుకోని ఉత్తీర్ణత శాతం పెంచాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆమె సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మరమ్మతులు చేసే పనులు పరిశీలించి నాణ్యతతో చేయాలని సూచించారు. మరమ్మతుల విషయంలో అధికారులను పలు విషయాలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని మంచి విద్యను పొందాలని సూచించారు. కళాశాల విద్యార్థులకు సమావేశ మందిరం లేదని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని ప్రిన్సిపల్ ఆంజనేయ రావు అడిషనల్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం సమిష్టిగా పిల్లలకు అందించిన ఐడి కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల మైదానంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య ఆధ్వర్యంలో వందలాది మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ తానాజీని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ మీస రమేష్, అధ్యాపకులు కే. సుగుణ, ప్రసాద్, జి. తులసీదాస్, కె.వి వాసుదేవరావు, కే. మురళీ మోహన్, జే. విజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సుహాసిని, లైబ్రేరియన్ రాజేశం,వెంకట రమణ,రాజేందర్, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే

-- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**వీణవంక, ప్రభాత వార్త:** దేశంలో సాంకేతిక ఐటి విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి లు అన్నారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ, మాజీ దేశ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్, రోదసి పరిశోధన వంటి రంగాలలో దేశం ఒక ప్రధాన రంగంగా నిలబడడానికి రాజీవ్ గాంధీ సంస్కరణలే కారణమని వివరించారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం తన ప్రాణాలను దారపోశారని పేర్కొన్నారని, ఆయన అడుగు జాడల్లో యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య, మ్యాక వీరయ్య, పంజాల అనూష సతీష్, మాజీ ఉప సర్పంచ్ గెల్లు శ్రీనివాస్, ధర్మకర్త మధుకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మోటం శ్రీనివాస్, సలీం, రజాక్ లు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం కలెక్టర్ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణ చుట్టు విద్యుత్ దీపాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. 12 లక్షల



50 వేల రూపాయల నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎన్.ఎస్.టి యంత్రాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని సహకార సంఘం గోడౌన్ ను, ఎరువుల షాప్ తనిఖీ చేశారు. ఎరువుల విక్రయం వివరాల రిజిస్టర్ పక్కగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో



ఉందని ఎక్కడ కొరత లేదని, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా రైతులకు అమ్మాలని, ప్రస్తుత అవసరాలకే కొనుగోలు చేయాలని అనవసరంగా యూరియా నిల్వ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమా దేవి, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమనరావు అన్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం రాజీవ్‌గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిరి మహేందర్, దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య, చిలుక సతీష్, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, అమిరిశెట్టి రాజలింగం, రఫీక్, ఖయాం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని జీఎం కార్యాలయం సమీపంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఈ వేడుకలను చేపట్టారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో ప్రపంచంలోనే భారత దేశం సాంకేతికంగా అగ్ర స్థానంలో ఉండాలనే ఉద్దేశంతో ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న రాజీవ్ గాంధీ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఐటీ, కమ్యూనికేషన్స్, పరిశోధన, ఆర్థిక, విద్య, పంచాయతీ రాజ్, పరిపాలన, ఎన్నికలు ఇలా అన్ని రంగాల్లోనూ విజనరీ నేతగా పలు సంస్కరణలకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. సాంకేతిక రంగానికి ప్రాధాన్యతనిస్తూ రాజీవ్ గాంధీ 1984లో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ ను పటిష్టపరచడంతో టెలిఫోన్ రంగంలో ఊహించని మార్పులొచ్చి ఎస్టీడీ, పీసీఓ వ్యవస్థలు దేశంలో సామాన్య ప్రజలకు అందజేసిన ఘనత రాజీవ్ గాంధీదని అన్నారు. జాతీయ విద్యా విధానంతో బడుగు, బలహీన వర్గాలకు ప్రయోజనం కల్పించేలా 1986లో రాజీవ్ గాంధీ జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీదేనని కొనియాడారు. 61వ రాజ్యాంగ సవరణతో ఓటేసేందుకు కనీస వయసును 21 నుంచి 18



సంవత్సరాలకు తగ్గించి, యువతని రాజకీయ నేర్దేశులు చేయాలని తాను కృషి చేశారని తెలిపారు. రాజీవ్ గాంధీ దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేశారని, గ్రామస్థాయి నుంచి అధికార వికేంద్రీకరణ జరగాలనే సంకల్పంతో 1989లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం దేశంలోని పంచాయతీలకు ఆర్థిక స్వావలంబన చేకూరుస్తూ మూడు అంచెల వ్యవస్థతో విశేష అధికారాలను కట్టబెట్టేందుకు 64వ రాజ్యాంగ సవరణ చేశారని కొనియాడారు. వారి ఆశయ సాధనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా బురద చల్లే ప్రయత్నం చేస్తున్న రాజకీయ నాయకులకు త్వరలో ప్రజలు రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శికి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



కోల్ ఇండియా, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పెంచేలా కృషి చేయాలని కోరుతూ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ వినతి అందజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గాజుల రామారంలో జరుగుతున్న సిపిఐ నాలుగవ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు బుధవారం వచ్చిన ఆయనను కలిసి ఈ వినతి అందజేశారు. కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం1998 ప్రకారం కనీస పెన్షన్ రూ.1000 చెల్లిస్తున్నారని తెలిపారు. పెన్షన్ పథకం ప్రవేశపెట్టి 27 సంవత్సరాలు గడిచిన కరువు భత్యంతో కూడిన పెన్షన్ చెల్లించక పోవడం బాధాకరమని పేర్కొన్నారు. సిపిఐ తరఫున కోల్ మైన్స్ పెన్షన్ స్కీం1998 చట్టాన్ని సవరించి బొగ్గు పెన్షనర్ల కు గౌరవప్రదమైన జీవితం కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఉప ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్య దర్శి కె.సారయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, సలహాదారులు దమ్ములపాటి శేషయ్య, కె.వీరస్వామి ఉన్నారు.

## గోదావరిఖని పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ ఇనుగాల మనోహర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



శాతవాహన యూనివర్సిటీ గోదావరిఖని పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ ఇనుగాల మనోహర్ నియమితులయ్యారు. శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్ బుధవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ ఈ.మనోహర్‌కి ప్రస్తుత ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రమాకాంత్ బాధ్యతలను అప్పగించారు. నూతనంగా ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన మనోహర్ శాతవాహన యూనివర్సిటీలోని బిజినెస్ మేనేజ్మెంట్ విభాగానికి బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన మనోహర్‌కి బోధన, బోధనేతర సిబ్బంది పుష్పగుచ్చం, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్, డాక్టర్ ఎన్‌వి.రంగప్రసాద్ డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, శ్యాం కుమార్, డాక్టర్ సుధ, రమ్య, శ్రీనివాస్, రవీందర్, శంకర్, కమలాకర్, ఎంబిఎ విద్యార్థులున్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతిని పెద్దపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేశారు. అనంతరం సురేష్ గౌడ్, సయ్యద్ మస్రత్, బొంకూరి అవినాష్ మాట్లాడారు. రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా పని చేసిన ఘనత ఆయనకే దక్కిందని, అంతేకాకుండా 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పిస్తూ యువత రాజకీయంగా ఎదగాలని పంచాయతీ సంస్కరణ చేసి యువతకు ఎంతో మేలు కల్పించారని అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, తూముల సుభాష్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాగాలశ్రీకాంత్, నెట్టెల్ల కుమార్ యాదవ్, తాడూరి శ్రీమాన్, ఫణీంద్ర, భూపతి, తిర్రి శ్రీనివాస్ గౌడ్, నదీమ్, మానుపాటి రవి, ఖాజా సాయి తదితరులున్నారు.

## బయో మెడికల్ వేస్ట్ పై ఆసుపత్రులపై చర్యలు తప్పవు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ప్రమాదకరమైన బయో మెడికల్ వేస్ట్ ను బహిరంగ ప్రదేశాలలో , చెత్త కుండీలలో వేసిన హాస్పిటల్స్ నిర్వాహకులకు జరిమానా విధించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. హాని కారక బయో మెడికల్ వేస్ట్ ను నగర పాలక సంస్థ సిబ్బంది తొలగించడం లేదా మున్సిపల్ వాహనాలలో తరలించడం జరగదని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పని చేస్తున్న అధికారిక ఏజెన్సీ ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనానికి ఈ బయో మెడికల్ వేస్ట్ అందచేసి సహకరించాలని కోరారు.

## గణేష్ మండపాలకు ఆన్లైన్ నమోదు తప్పనిసరి :ఎస్సై నరేష్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త



గణేష్ మండపాలను నిర్వహించే నిర్వాహకులు తప్పకుండా ఆన్లైన్ నమోదు చేయాలని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు ఈ మేరకు గణేష్ మండప నిర్వాహ కులు పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండప నిర్వాహకులకు సంబం ధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అందజేశారు ఈ సమాచారం భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడానికి వీలవుతుందని తెలిపారు వినాయకుని విగ్రహాలను భారీగా పెట్టేవారు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు సామాజిక మాధ్యమాలలో వచ్చే అసత్యపు ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు సందేహాలు ఉంటే పోలీస్ శాఖను సంప్ర దించాలని కోరారు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు అనుమతులు మాత్రం తప్పకుండా ఆన్లైన్ చేయాలని సూచించారు

## అంగన్వాడి కేంద్ర్రాలను సందర్శించిన జిల్లా సంక్షేమ అధికారి

చొప్పదండి ప్రభాతవార్త,



మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సరస్వతి అంగ న్వాడి కేంద్రాలను సంద ర్శించి లబ్ధి దారుల ఫేస్ క్యాప్చరింగ్ లబ్ధిదారు లందరివి చేయాలని తగు సూచనలు సలహాలు అంగన్వాడి టీచర్లకు ఇవ్వడం జరిగింది.. ఇందులో మూడు క్యాటగిరి లు చేయాలని తెలిపారు.కేవైసీపేస్ క్యాప్చరింగ్ ఆధార్ ఫేస్ మ్యాచింగ్ ఈ మూడు కేటగిరీలు తప్పనిసరిగా గర్భిణీలు ,బాలింతలు సున్నా నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు అందరి ఫేస్ క్యాప్చరింగ్ చేసుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. ఫేస్ క్యాప్చరింగ్ ద్వారా అంగన్వాడి కేంద్రం నుంచి అందుకునే సరుకులు అర్హులు మాత్రమే అందుకునేందుకు ఉపయోగపడుతుందని అర్హులు అందరు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.రుక్మాపూర్ చొప్పదండిలోని చొప్పదండి 5 చొప్పదండి 7 కేంద్రాలను సంక్షేమ అధికారి సందర్శించారు ఈ కార్య క్రమంలో గంగాధర సిడిపిఓ నర్సింగరాణి పలువురు అంగన్వాడి ఉపాధ్యాయులు ఆయాలు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త,** అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకులు, రాజ నీతిజ్ఞుడు, అతిచిన్న వయసులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి సం దదర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తుపై దూర దృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపేలా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న రాజీవ్ గాంధీ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఐటి, కమ్యూనికేషన్, విద్య , ఆర్థిక, పరిశోధన, పంచాయతీ రాజ్, పరిపాలన, ఎన్నికలు ఇలా పలు రంగాల్లో సంస్కరణలకు రాజీవ్ గాంధీ గారు శ్రీకారం చుట్టగా, నాడు ఆయన వేసిన బీజాలే నేడు మహా వృక్షాలుగా మారి ఆ ఫలాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా దేశాన్ని నూతన పథంలో నడిపించేలా రాజీవ్ గాంధీ గారు ముందు చూపుతో తీసుకున్న నిర్ణయాల వల్లనే ఈరోజు మనం అగ్ర దేశాల సరసన నిలబడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ఆత్మ చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్,ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్,నెరుమట్ల మల్లేశం, తోడేటి డేవిడ్, మావురపు రాములు,గుంటి స్వరూప, చిలుముల స్వప్న, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, సత్తు శ్రీనివాస్, గడమళ్ళ గంగారం,పెద్ది రాజేందర్,కనుమల్ల రాజశేఖర్, బోడిగే తిరుపతి,బండారి అఖిల్,నూనె చందు, బూస భీమయ్య,సోమిడి శ్రీనివాస్,ఆకుల సురేష్,దొంతి శ్రీధర్ రావు, ఎలుగు రాజేందర్,శీరీ మస్తాన్,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు బహుకరించిన ఎం ఈ ఓ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలోని పెద్దకుర్మపల్లి విద్యార్థులకు మండల విద్యాధికారి పి. మోహన్. క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు .రేవతి తెలిపారు.గత విద్యాసంవత్సరం ఇద్దరు ముగ్గురు పిల్లలతో మునివేతకు సిద్ధంగా ఉన్న పాఠశాలను కాపాడు కోవటం కొరకై ఈ విద్యాసంవత్సరం ఆరంభంలో ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యా యినిలు ఎంతో శ్రమించి బడిబాటలో ఇంటింటికి తిరుగుతూ తల్లి దండ్రులను ఒప్పించి పాఠశాల విద్యార్థుల సంఖ్యను ఇరవైకి పెంచటం వీరి పనితీరుకు నిదర్శనమన్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగటం వల్ల తాను విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను బహుమతిగా అందించా నన్నారు. ఈ సందర్బంగా విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పదివేల రూపాయల విలువైన స్పోర్ట్స్ డ్రెస్సు లు మండల విద్యాధికారి తమ విద్యార్థులకు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి. రేవతి మాట్లాడుతూ బడిబాటలో భాగంగా. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాముఖ్య తను వివరిస్తూ. విద్యార్థులను పాఠశాలలో అడ్మిషన్లు పొందే విధంగా ప్రోత్సహించామని తెలిపారు ఉపాధ్యాయిని పద్మ సమీప బంధువు అయిన శీలం జైవిక్ పుట్టినరోజు సందర్బంగా విద్యార్థులందరికి మూడు వేల రూపాయల విలువైన స్టీల్ వాటర్ బాటిల్స్ బహుమతిగా అందించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిమ్మల రేవతి, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు వోడ్నాల శ్రీనివాసరావు,రెవెల్లే పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆనందం, పాఠశాల ఉపాధ్యాయిని పద్మ, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ వీరేశం,గ్రామ పంచాయతీ కార్యదర్శి సల్మాన్ ఖాన్, అంగన్వాడీ టీచర్ సుజాత, కారోబార్ రాజేందర్, విద్యార్థులు, పాల్గొన్నారు.


## వృద్ధురాలు కిడ్నాప్ - ఆపై హత్య

*గంగాధర, ప్రభాత వార్త:*

గంగాధర మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు పెగుడ మల్లవ్వ అదృశ్యమైన కేసు, విచారణలో హత్య కేసుగా మారింది.ఈనెల 16వ తేదీ సాయంత్రం మల్లవ్వను గుర్తుతెలియని వ్యక్తులు కారులో ఎక్కించుకెళ్లారు. ఆమె తమ్ముడు ఈరవేణి రాయమల్లు గంగాధర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై బి. వంశీకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో మల్లవ్వను గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన గంగరాజు (30), అతని సహచరులు దేవుని సతీష్, దేవుని శ్రావణ్ కిడ్నాప్ చేసి గంభీరావుపేట శివారులోని పెద్దమ్మ స్టేజి వద్ద అడవిలో హత్య చేసినట్లు, అనంతరం ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలను దోచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు. ప్రధాన నిందితుడు గంగరాజుతో పాటు మరికొందరు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్లో రెండు సెల్ఫోన్లు, ఒక స్విఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం చేసుకున్నారు. ఈ దర్యాప్తు విజయవంతంగా ఏసీపీ విజయ్కుమార్, చొప్పదండి సీఐ ప్రదీప్కుమార్, ఎస్సై వంశీకృష్ణ పోలీసులు సిబ్బంది ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఎస్సై బి వంశీకృష్ణ తెలిపారు.

## కబడ్డి ఛాంపియన్ షిప్ ట్రోఫీ కి భూపతి రాజ్ ఎంపిక

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్ర కబడ్డి ఛాంపియన్స్ ట్రోఫీకి హుజురాబాద్ కు చెందిన తూర్పాటి భూపతి రాజ్ భద్రాద్రి బ్రేవ్స్ జట్టుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంపత్ రావు, జిల్లా సెక్రెటరి బుర్ర మల్లేష్, ఉపాధ్యక్షులు కాల్వ సునీల్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రోఫీకి ఎంపికైన భూపతి రాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో హుజురాబాద్ కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, గండ్ర సమ్మిరెడ్డి, రవీందర్, దామోదర్, నీరటి రమేష్, కెక్కర్ల సారయ్య, మహేష్, సతీష్ వర్మ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## మల్యాల లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

మల్యాల, ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం మల్యాల మండల కేంద్రంలోని సోనియమ్మ గుడి వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసి, అనేక రంగాలలో దే శాన్ని ముందించి దేశం కోసం ప్రాణత్యాగం చేసినటువంటి భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలన్నారు, కార్యక్రమంలో నాయకులు దొంగ ఆనంద రెడ్డి ,ముత్యం శంకర్, శనిగరపు తిరుపతి , నాగుల పేటసంజీవ్ ,మేక లక్ష్మణ్, నక్క అనిల్, మల్లేశం, హనుమంతు, ప్రసాద్ ,శ్రీనివాస్ శంషుద్దీన్, రాజు, ప్రశాంత్ గంగారెడ్డి, అనిల్ ,సాయి, గణేష్, మనోజ్ పాల్గొన్నారు

## విద్యార్థినికి సైకిల్ పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ సంస్థ సహకారంతో పాఠశాల ప్ర ధా నో పా ధ్యా య ులు వైద్యుల రాజిరెడ్డి బీసీ కాలనీ చొప్పదండి. నుండి తమ పాఠశాలలో చేరిన మిరియాల శైలజ (ఎనిమిదో తరగతి ) విద్యార్థిని కి సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లా డుతూ డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ సంస్థ సెక్రెటరీ జమున సహకారంతో దూర ప్రాంతం నుండి మన పాఠశాలకు వచ్చే విద్యార్థినిలకు ఇప్పటికే స్పోర్ట్స్ డ్రెస్సెస్,40 సైకిళ్లు పంపిణీ చేయడం జరిగినదని తమ సమయమును ఆదా చేసుకొని, ఆర్థిక భారం తగ్గించుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని. ఆకాంక్షించారు. డబ్ల్యూ,డి, డబ్ల్యూ,ఎస్ సంస్థ ఈ విద్యా సంవత్సరం మా పాఠశాలలో చేరిన 20 మంది విద్యార్థినిలకు కూడా సైకిళ్లు పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనేక సౌకర్యాలు కల్పిస్తున్న తమ పాఠశాలలో చొప్పదండి పరిసర ప్రాంత విద్యార్థినులందరూ అడ్మిషన్స్ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణ ఖికే సమత పాల్గొన్నారు

## విత్తన గణపతి బహూకరణ

**చొప్పదండి ప్రభాతవార్త,**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరి రక్షణలో భాగంగా చొప్పదండి మాజీ జడ్పీటీసీ మాచర్ల వినయ్ కు విత్తనా గణపతినీ అందించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన ఇంచార్జ్ ఠాగూర్ అందజేశారు.

## పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

. ప్రభాతవార్త కోనరావుపేట

మండలంలోని సుద్దాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకుక్రీడా దుస్తులు సామాజిక సేవకర్త కచ్చకాయల మహేష్ అందజేశారు సుమారుగా 15 వేల విలువ గలిగిన క్రీడా దుస్తులను పాఠశాలకు అందించరు ఈ సందర్భంగామాట్లాడుతూ విద్యార్థులు విద్యాతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని అన్నారు గతంలో కూడా పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల కు సేవలందించానని ప్రతి ఒక్కరు సేవా భావాన్ని ఎంచుకొని తమ చదువుకున్న పాఠశాలను అభివృద్ధికి సహకరించాలని ఎవరి ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా చదివి ఒకటి ఉంటే దేనినైనా సాధించగలమని దానికి నిదర్శనమే పాఠశాలలో చదివి ప్రధాని మొది చాయిపే చర్చలో పాల్గొన్న అలువల సాయి తేజ ఒక ఉదాహరణ అని అన్నారు. కాబట్టి



విద్యార్థిని విద్యార్థులు చదువులో రాణిస్తే దేనినైనా సాధించగలుతారని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మంజుల దేవి ,పి ఈ టి సంతోష్ , అదేవిధంగా ఉపాధ్యాయ బృందం విద్య కమిటీ చైర్మన్ మాజీ విజయ్ బి ఆర్యా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ ప్రతినిధి వంగాల భూమేష్ తెలంగాణ పవర్ యూత్ అధ్యక్షులు సింగం నరేందర్ కాదాసు నరసయ్య ఎర్రవెల్లి మహేందర్ బొడ్డు మధు దొబ్బల నరేష్ కచ్చ కాయల పరుశురాములు రామోజీ సాయి ఎగదండి సుధీర్ తదితరులు పాల్గొన్నారు



వేములవాడ వార్త

## జోగాపూర్ లో చిన్నారులకు అన్నప్రాసన

చందుర్తి,ఆగష్టు 20: ప్రభాతవార్త



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో బుధవారం ( ఐసిడిఎస్) అంగన్వాడి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ లో ఇచ్చే బలవర్ధక ఆహారంతో చిన్నారులు త్వరితగతన ఎదుగుతారని తెలిపారు. ఆరు నెలలు నిండిన ప్రతి చిన్నారికి అంగన్వాడి కేంద్రాల్లో బాలామృతం ఇస్తున్నామన్నారు. బరువు,ఎత్తు,తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ ఇస్తున్నామన్నారు. తల్లి, పిల్లల సంక్షేమమే ఐసిడిఎస్ ద్యేయమన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు రమాదేవి, మోనిక ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగం కుమార్

చందుర్తి ఆగష్టు 20 ప్రభాతవార్త



చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన కట్కూరి దేవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మృతుడి తనయుడు ఎలియా ను చందుర్తి మాజీ జడ్పీటీసి నాగం కుమార్ బుధవారం పరామర్శించారు, అలాగే సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ కూడా పరామర్శించారు, వీరి వెంట నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, సంటి దాసు, వట్టి మల్ల రవి, నీరటి ప్రసాద్, బోప్ప వెంకన్న ఉన్నారు.

## పాఠశాల క్రీడలను విజయవంతం చేయండి

చందుర్తి,ఆగష్టు 20: ప్రభాతవార్త



పాఠశాల క్రీడలను విజయవంతం చేయాలని ,ఎస్ జి ఎఫ్ క్రీడల నిర్వహణలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులందరూ చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ కుమార్ తెలిపారు.చందుర్తి మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు, కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు క్రీడల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈనెల 22, బాలికలకు,23 న బాలుర లకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్టడీ సర్టిఫికెట్లతో ఉదయం 9 గంటలకు చందుర్తి పాఠశాల మైదానంలో హాజరు కావాలని కోరారు.

## రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చందుర్తి ఆగష్టు 20 ప్రభాతవా భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. బుధవారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఆది శ్రీనివాస్ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, నేటి తరం యువత వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసికెళ్లాలని పిలుపునిచ్చారు..జవహర్ లాల్ నెహ్రూ,ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ బాటలో నేడు రాహులు గాంధీ నడుస్తున్నారు.దేశంలోని అసమానతలు తొలగలని సంకల్పంతో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేశారని అన్నారు.దేశం కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలను అర్పించారని,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరలని వేడుకున్నారు..రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటు పడలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు నాయకులు గోట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్, మ్యాకల గణేష్, ధర్మపురి శ్రీనివాస్, దూది శ్రీనివాసరెడ్డి, సంతపురి బాలు తదితరులు పాల్గొన్నారు.



## భార్యను బ్యాట్ తో కొట్టిన భర్త పై కేసు నమోదు

చందుర్తి ఆగష్టు20 ప్రభాతవార్త

చందుర్తి మండలం రామరావుపల్లె గ్రామానికి చెందిన చల్ల సంపత్ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో భార్య లహరి ని మంగళవారంక్రికెట్ బ్యాట్ తో తలపై కొట్టడంతో తలకు తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భర్త సంపత్ పై బుధవారం దాడి కేసు నమోదు చేసినట్టు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు,

## పేదల పార్టీ బిజెపి

ప్రభాతవార్త కోనరావుపేట

భారతీయ జనతా పార్టీ పేదల పార్టీ అని బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల కర్ బాలాజీ అన్నారు బుధవారం మండల కేంద్రంలో మండల ఉపాధ్యక్షుడు చింతల పరిసరాములు ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపిని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తప్పక పేదల సంక్షేమం కోసం ప్రధానమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారని అన్నారు ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి, బీజేపీ ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఎల్లారెడ్డి పేట ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్ నాయకులు జింక వెంకటి, డాక్టర్ మల్లేశం, దుర్గం తిరుపతి,కదర్ల వికాస్, లంబ వేణు, చల్లా జితేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మత్స్యకారులు అధునాతన సాంకేతికతను పెంపొందించుకోవాలి

చందుర్తి ఆగష్టు 20 ప్రభాతవార్త

చేపల పెంపకంలో మత్స్యకారులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. బుధవారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేపల, రొయ్యల పచ్చళ్ళ దుకాణాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మర్రిగడ్డ మత్స్య సహకార సంఘం వారి ఆధ్వర్యంలో చేపల,రొయ్యలతో పచ్చళ్ళు తయారీ చేసి బహిరంగ మార్కెట్ లో విక్రయించడం అభినందనీయం అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి అనేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు...

## ఏకలవ్యలో రాజీవ్ గాంధీ జయంతి

.ప్రభాతవార్త కోనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య ఆవాస పాఠశాలలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ సూరజ్ యాదవ్ మాట్లాడుతూ. స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని నాడు పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారని పాఠశాలలు అభివృద్ధి చెందాయని అన్నారు ఆయన దేశానికి ఆదర్శం అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## రాబోయేది రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం.

ప్రభాతవార్త కోనరావుపేట

రాబోయేదిరాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం అన్నారు బుధవారం మండల కేంద్రంలోని జిల్లా కార్యదర్శిగా నూతనంగా నియమకమైన గోపాడి సురేందర్ రావు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోడీ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారని వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని బుధవారం ఇంద్ర చౌక్ వద్ద ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆధునిక భారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రధాత, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు పాటుపడాలని ఆయన దేశ అభివృద్ధి కోసం పాటుపడి ప్రాణాలను కోల్పోయాడని ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఎర్రం నర్సయ్య, కేసిరెడ్డి నర్సా రెడ్డి, తర్రె లింగం, పల్లి గంగాదర్, అల్లూరి లచ్చిరెడ్డి, మాడిశెట్టి అభిలాష్, ఎర్రం రాజలింగం, అంబాటి శ్రీదర్,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపానికి భూమి లక్ష రూపాయల విరాళం



చందుర్తి ఆగష్టు 20 ప్రభాతవార్త

చందుర్తి మండలకేంద్రంలో స్థానిక పోచమ్మ దేవాలయం సమీపంలో కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపానికి ప్రముఖ ఎన్నారై మోతే బాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి సత్యం తో కలిసి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండప నిర్మాణంతోపాటు గణేష్ విగ్రహానికి లక్ష రూపాయలు బాబు విరాళాలు ఇవ్వడం అభినందనీయమన్నారు, ఈ సందర్భంగా ఎన్నారై బాబును యువకులు సన్మానించారు,ఈ కార్యక్రమం నాయకులు దారం చంద్రం, సతీష్, కింగ్స్ యూత్ సభ్యులు మోతే శ్రీనాథ్, మోతే రాజు, మోతే సన్నీ, బొడ్డు అన్వేష్, సాయి ,అభి, ఆదర్శ్, ఇమ్రాన్, బొల్లు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేస్తున్న ప్రభుత్వాన్ని నిలదీద్దాం : మందకృష్ణ మాదిగ

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిద్దాం

మంథని ,ప్రభాతవార్త :



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ పెంచుతామని చెప్పి మోసం చేసి 20 నెలలు గడిచిన మాట నిలబెట్టుకోవడం లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. బుధవారం మంథని ఎస్ఎల్పి గార్డెన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు కోసం వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం ఏర్పడినాక వాగ్దానాలను తొక్కారని ఆయన విమర్శించారు. వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులకు, వితంతువులకు రూ.4000 పెన్షన్ చివరకు ప్రభుత్వంతో పోరాడుతూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. వికలాంగులకు వృద్ధులకు, వితంతువులకు కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన విధంగా పెన్షన్ పెంచి ఇవ్వాలని తాము సెప్టెంబర్ 9న హైదరాబాదులో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మాట ఇచ్చి మోసం చేస్తే ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీయడం లేదని ఆయన మండిపడ్డారు. వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ పెరిగేందుకు 30 సంవత్సరాల నుండి ప్రభుత్వాలపై పోరాటం చేస్తున్నానని దాని ఫలితమే ఇప్పుడు కొనసాగుతున్న రూ.2000 పెన్షన్ అని ఆయన తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రేవంత్ రెడ్డి సర్కార్ వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని లేకుంటే తాడోపేడో తేల్చుకుంటామని ఆయన సవాలు విసిరారు. ఎన్నికల్లో గెలుపు కోసం వికలాంగులను, వృద్ధులను, వితంతువులను మభ్యపెట్టి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు పెన్షన్ పెంచి ఇవ్వకుంటే గద్ద దింపే వరకు తాము నిరంతరం పోరాడుతామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 9న జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాగా గుణపాఠం చెప్పే విధంగా మనం చాటు చెప్పాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా డివిజన్ మండల స్థాయి నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, అంబాల రాజేందర్ మాదిగ, ఎల్ గోపాల్ పల్లె బాపు మాదిగ, నరిగ మల్లేశ్వరి మంథని చందు, ఐరెడ్డి నారాయణరెడ్డి, కేసారపు నరేష్ మాదిగ, మడిపల్లి దశరథం, అగ్గిమల్ల కొమురయ్య మాదిగ, నేదూరి రవి,పెర్క శ్యామ్, మంథని లక్ష్మణ్, కన్నూరి ఓదెలు, ఆసం తిరుపతి, గద్దల శంకర్,ఊట్ల శ్రీనివాస్,కొయ్యల మొండి, చిలుక సారయ్య, మంథని సమ్మయ్య, ఇందారపు ప్రభాకర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు మల్లేశ్వరి, జిల్లా కన్వీనర్ మామిడి సంపత్, మంథని డివిజన్ అధ్యక్షుడు లక్కేపురి శ్రీనివాస్ లతోపాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల కు చెందిన అధ్యక్షులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంథని వార్త

## రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి

-కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

-ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి

ముత్తారం, ప్రభాతవార్త:



రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి అని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. కాంగ్రెస్ ముత్తారం మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 జయంతిని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సాంకేతిక ప్రజాస్వామ్యానికి కృషి చేసి పునాదులు వేసిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అని అన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించింది రాజీవ్ గాంధీ అన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడయ్యారని, రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## మందకృష్ణ మాదిగకు ఆత్మీయ సన్మానం

మంథని రూరల్ ప్రభాతవార్త:



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ బుధవారం మంథని లో జరిగిన కార్యక్రమాలు పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా మాజీ జెడ్పిటిసి తగరం సుమలత శంకర్ లాల్ ఆత్మీయ సన్మానం చేశారు. సెప్టెంబర్ 9వ తేదీన హైదరాబాదులో ఏర్పాటు చేసిన ఆసరా పింఛన్లను కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మాట ప్రకారం ఆసరా పెన్షన్లను పెంచాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సభకు మంథని కి వచ్చిన సందర్భంగా పట్టణంలోని మాజీ జెడ్పిటిసి తగరం సుమలత శంకర్ లాల్ నివాసంలో ఏర్పాటు చేసిన విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సుమలత శంకర్ లాల్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను ఆహ్వానించి ఆత్మీయ సన్మానం చేశారు. పూలమాల, శాలువాతో సన్మానిస్తూ గౌతమ బుద్ధుని ప్రతిమను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మాదిగ తో పాటు రాష్ట్ర జిల్లా డివిజన్ మండల స్థాయి నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, అంబాల రాజేందర్ మాదిగ, ఎల్ గోపాల్ పల్లె బాపు మాదిగ, నరిగ మల్లేశ్వరి మంథని చందు, ఐరెడ్డి నారాయణరెడ్డి, కేసారపు నరేష్ మాదిగ, మడిపల్లి దశరథం, అగ్గిమల్ల కొమురయ్య మాదిగ, నేదూరి రవి, మంథని లక్ష్మణ్ కన్నూరి ఓదెలు, ఆసం తిరుపతి, గద్దల శంకర్, ఊట్ల శ్రీనివాస్, చిలుక సారయ్య, ఇందారపు ప్రభాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## యూరియా నిలువలు తరలిపోకుండా చెక్ పోస్ట్ లు ఏర్పాటు

ఏడిఏ అంజనీ మిశ్రా

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండల కేంద్రంలో సొసైటీ ప్రైవేట్ దుకాణాలలో కలుపుకొని యూరియా నిల్వలు రైతులకు సరిపడా అందుబాటులో ఉన్నాయని ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు యూరియా ను అక్రమంగా తరలించకుండా ఉండేందుకు రెండు చోట్ల చెక్పోస్ట్ ఏర్పాటు చేశామని ఏడిఏ అంజని మిశ్రా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ప్రస్తుత యూరియా నిల్వలు 90.31 టన్నులు ఉన్నాయని అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మండలంలో రెండు చెక్ పోస్ట్ లు అడవి సోమనపల్లి, సుందిళ్ల లో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుత వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు యూరియా వాడాలని సూచించారు.

## తెలంగాణ ఫుడ్స్ ఎండి చంద్రశేఖర్ రెడ్డిని కలిసిన యూనియన్ అధ్యక్ష, కార్యవర్గం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఇటీవల తెలంగాణ ఫుడ్స్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన బి.జనక్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దస్తగిరి కార్యవర్గంతో కలిసి హైదరాబాద్ నాచారంలో తెలంగాణ ఫుడ్స్ ఎండి చంద్రశేఖర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యవర్గాన్ని ఎండికి పరిచయం చేసుకున్నారు. అనంతరం తెలంగాణ ఫుడ్స్ కు సంబంధించి పలు సమస్యల పరిష్కారం, వాటి కార్యాచరణ వంటి అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు వికాస్ కుమార్ యాదవ్, యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఈ.నరసింహ, ఎ.మల్లా రెడ్డి, ఉపాధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, కె.సుదర్శన్, యు.కృష్ణ రెడ్డి, ఎన్.వెంకటేష్, సంయుక్త కార్యదర్శులు ఎస్.కె.బాబుమియా, ఈ.వెంకటయ్య, ఎ.జంగా రెడ్డి, డి.యాది రెడ్డి, వి.లక్ష్మణ్, కె.గలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేటు అందుకున్న కావటి సతీష్

మంథని , ప్రభాతవార్త :




మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు కావటి మల్లయ్య రాజమ్మ దంపతుల కొడుకు కావటి సతీష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియం హైదరాబాద్ లో మంగళ వారం జరిగిన 84 కాన్వొ కేషన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు ఉస్మానియ విశ్వవిద్యాలయ చాన్సిలర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మా,మరియు ఇస్రో ఛైర్మన్ డా.వి. నారాయనన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో, ఉస్మానియ విశ్వవిద్యాలయ వి.సి ఆచార్య కుమార్,వివిధ విభాగాల డీన్ లు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి 3 రోజుల జైలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 4గురిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు బుధవారం హాజరు పరిచినట్లు ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర రావు తెలిపారు. ఇందులో ముగ్గురికి 9వేల రూపాయల జరిమానా విధించారు. ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న కొల్లూరి ప్రసాద్ రెండవ సారి పట్టుబడినందుకు అతనికి 3 రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. దీంతో ప్రసాద్‌ను కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు.

## మహిళకు పాముకాటు

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని అరకండ్ల గ్రామానికి చెందిన చర్ల రేణుక 40 ను బుధవారం పాము కాటు వేసింది. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం అరకండ్ల గ్రామానికి చెందిన చర్ల రేణుక తన భర్త కోటయ్య తో పొలానికి వెళ్ళింది అక్కడ కలుపు మొక్కలు పీకుతున్న సమయంలో అకస్మాత్తుగా పాము వచ్చి కుడిచేతి వేలికి కాటు వేసింది అది చూసిన కోటయ్య వెంటనే 108 కి ఫోన్ చేసి చేయడంతో సిబ్బంది గూడూరు సతీష్ రెడ్డి గోపికృష్ణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రేణుక కు ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ సివిల్ ఆసుపత్రికి తరలించారు.

# పాఠశాలకు జీవశాస్త్రం ఉపాధ్యాయున్ని నియమించాలి

జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందించిన చెన్న కుమారస్వామి

,ఎండపల్లి, ప్రభాతవార్త

మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయున్నీ నియమించాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి బుధవారం రోజున జిల్లా విద్యాశాఖ అధికారి రామును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచిన కొండాపూర్ పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయ నియమించకపోవడం వలన ఎంతో మంది పేద విద్యార్థుల బోధనకు ఆటంకం కలిగే అవకాశం ఉందని, ప్రభుత్వ విద్యపై ఆదరణ పెరుగుతున్న ఈ తరుణంలో కొండాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయున్నీ నియమించి పేద విద్యార్థుల ఆశయాలకు అనుగుణంగా భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిని నియమించాలని వారు కోరారు. దీనికి వెంటనే జిల్లా విద్యాధికారి రాము సానుకూలంగా స్పందించి త్వరలోనే పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయున్నీ నియమిస్తామని హామీ ఇచ్చారు,మండల విద్యాధికారి రామచంద్రం ఇట్టి విషయమై ఇదివరకే



జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది, ఇదివరకే ఒక ఉపాధ్యాయున్నీ నియమించాం కానీ అనారోగ్య కారణాలవల్ల ఆ ఉపాధ్యాయుడు పాఠశాలలో చేరలేదు,త్వరలోనే కొండాపూర్ పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయున్నీ నియమించి విద్యార్థుల బోధనకు ఆటంకం ఏర్పడకుండా,సమస్య పరిష్కరించే ప్రయత్నం చేస్తాం

# ధర్మపురి వార్త

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్లు వంటి రంగాలలో అనేక ముఖ్యమైన సంస్కరణలు ప్రవేశపెట్టడంతో పాటు స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాజీవ్ గాంధీ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాస గంగాధర్, మాజీ సర్పంచులు కాసారపు అరవింద్ గౌడ్, ఈర్నాల రాజేశ్వర్, మాజీ ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్లు కస్తూరి హరికిరణ్, కొండ వెంకటేష్ గౌడ్ నాయకులు రాజారావు, కట్ట లక్ష్మణరావు,తాడూరి సత్యనారాయణ, గురజల బుచ్చిరెడ్డి, చిర్ర దిలీప్, చెవులమద్ది గంగాధర్, తూర్పాటి అంజి, తదితరులు పాల్గొన్నారు

# దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

ధర్మపురి, ప్రభాతవార్త.

భారతదేశానికి దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణ్ కుమార్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ హయాంలో భారతదేశం సాంకేతిక పరంగా ఎంతో అభివృద్ధి చెందిందని, అంతర్జాతీయ విమానాశ్రయాలను నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. ఒకవైపు ప్రజల సంక్షేమం మరోవైపు దేశాభివృద్ధి కోసం పాటుపడ్డారని కొనియాడారు.కార్యక్రమానికి ముందు అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ధర్మపురి గోదావరి నది తీరం



వద్దకు వెళ్లి గోదావరి నది ఉధృతిని పరిశీలించారు. గోదావరి తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, నదిలోకి ఎవరిని వెళ్లకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్, చీపురిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, అప్పం తిరుపతి, గుడ్ల రవి, గాజు సాగర్, సీపతి సత్యనారాయణ, కస్తూరి శ్రీనివాస్, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించి అండగా మేమున్నామంటూ మనోధైర్యం కల్పించారు రాగవపట్నం గ్రామస్తులు. గ్రామానికి చెందిన కొలిపాక చిన్న రాజేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, యువకులు 72 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం కుటుంబ సభ్యులకు అందించి అండగా మేమున్నామంటూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.దాతలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాగం శంకరయ్య, కాసారపు అరవింద్ గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఒడ్నాల అంజయ్య, మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ సింగిరెడ్డి జలంధర్ రెడ్డి, ఆర్ జె పి సేవాసమితి కాళ్ల రమేష్, వారియర్స్ యూత్ అధ్యక్షులు అనసూరి చరణ్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అంకం గణేష్, కోశాధికారి అంకం ప్రభాకర్,సభ్యులు కొలిపాక ఆనిల్ ,కొలిపాక రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల వినియోగం పట్ల జాగ్రత్త వహించాలి

ఎస్పై రవీందర్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త.

విద్యార్థినీ, విద్యార్థులు సామాజిక మాధ్యమాల వినియోగం పట్ల జాగ్రత్త వహించాలని ధర్మపురి ఎస్పై రవీందర్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి మండలం, దొంతపూర్ గ్రామంలోని మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బరోసా టీం,షీ టీం,. ఏ హెచ్ టి యు టీం, పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలోఎస్పై రవీందర్ కుమార్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో విద్యార్థినిలు తమ ఫోటోలను షేర్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఏదైనా



సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. బాలికల రక్షణ కోసం షీ టీం, ఎ హెచ్ టి యు టీం లు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటాయని పేర్కొన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బుగ్గారం పట్టణంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త 20

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి బుగ్గారం ప్రధాన కుండలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి నోరు తీపి చేసుకున్నారు రాజీవ్ గాంధీ ఆశయాలు నెరవేస్తూ కొనసాగుతామన్నారు అధ్యక్షుడు వేముల సుభాష్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ఎంతో ముందుకు తీసుకెళ్లారన్నారు దేశానికి ఎంతో మేలు చేశారన్నారు అంతేకాకుండా వారి కుటుంబం దేశానికి అంకితం చేశారన్నారు కార్యక్రమంలో ఉపాధ్యక్షులు .నగునూరి నర్సగౌడ్. యూత్ అధ్యక్షులు .సిగిరి అంజిత్ కుమార్. గ్రామ శాఖ అధ్యక్షులు .కొడిమ్యాల రాజన్న . మాజీ సర్పంచ్ మసత్తి రాజీరెడ్డి తాడెపు ల్లింగన్న. గడెపెల్లి రాయమల్లు



గాలిపెల్లి వెంకన్నాకూర్ మహేశ్వర్ సింగ్ గట్టు గంగన్న కుంట మహేష్ కస్తూరి మల్లేష్ ఉరిమెట్ల సంతోష్ సమిత్ బండారి మహేష్ గద్దం నారాయణ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చీదేళ్ల లో రెండు డెంగ్యూ కేసులు నమోదు

పెన్ పహాడ్, ఆగస్టు 20( ప్రభాత వార్త )

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి . చీదేళ్ల గ్రామానికి చెందిన 35 సంవత్సరాల ఒక పురుషుడు, 17 సంవత్సరాల ఒక బాలిక డెంగ్యూ బారినపడినట్లు వైద్యులు నిర్ధారించారు. వీరికి జ్వరం వచ్చింది ఎంతకీ తగ్గకపోవడంతో డెంగ్యూ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ నిర్ధారణ అయింది. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఎంపీడీవో జానయ్య గ్రామంలోని కాలనీలలో . పారిశుధ్య పనులు, క్లోరినేషన్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ బారిన పడకుండా వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆశా వర్కర్లు, పిహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన కడారి అనుకరణ

మిర్యాలగూడ. ఆగస్టు 20 ప్రభాతవార్త

పట్టణం లోని బంగారుగడ్డ కాలనీకి చెందిన కడారి అనుకరణకు డాక్టరేట్ పట్టా లభించినట్లు బుధవారం తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వకేషన్లో గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, వైస్ ఛాన్సలర్ కుమార్ చేతుల మీదుగా ఆమె పీ హెచ్ డీ పట్టా అందుకున్నట్లు తెలిపారు. మ్యాథమెటికల్ ఆటిట్యూడ్ అండ్ ప్రాబ్లం సాల్వింగ్ ఎబిలిటీ ఎమాంగ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ప్రొఫెసర్ సునీత పర్యవేక్షణలో ఆమె చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందినట్లు కడారి అనుకరణ పేర్కొన్నారు. డాక్టరేట్ సాధించిన ఆమెను పలువురు అభినందించారు.

# కొలిచిన వారికి కొంగుబంగారం

ప్రతిరోజు పోచమ్మ తల్లిని దర్శించుకునే భక్తులు

వైభవంగా ప్రారంభమైన లోకమాత పోచమ్మ తల్లి

63వ వార్షికోత్సవములు...

63 ఏళ్ళుగా జగిత్యాల వాసులను కాపాడుతున్న తల్లి....

1962 లో అష్టగ్రహ కూటమిలో అనుగ్రహించిన అమ్మోరు

స్వయంభూగా వెలసి సర్వకాల సర్వావస్థలలో సంరక్షిస్తున్న పెద్దమ్మ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

జన సంరక్షణే జగజ్జనని ధ్యేయంగా ఆది పరాశక్తి అంశతో స్వయంభుగా వెలసిన లోకమాత పోచమ్మతల్లి '63వార్షికోత్సవములు" ఈనెల 20 నుండి బుధవారము ఈనెల 22 శుక్రవారము వరకుజరుపనున్నామని అత్యంత వైభవముగా జరుగనున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షులు గాజుల రాజేందర్ తెలిపారు. కొలిచినవారికి కొంగు బంగారమై, నిష్కల్మష మనసుతో ఆరాధించిన వారిని అక్కున చేర్చుకునే చల్లని తల్లిగా జగిత్యాపట్టణ వాసులచే గత 63 సంవత్సరములగా ఆరాధించబడుతున్న జగిత్యాల పట్టణంలోని పురాణిపేట లో వెలసిన లోకమాపోచమ్మతల్లి వార్షికోత్సవములలో పాల్గొనడానికి పట్టణ ప్రజలను భక్తి పూర్వకముగా ఆలయ కమిటీ అధ్యక్షులు గాజురాజేందర్ తో పాటు కమిటీ సభ్యులు ఆహ్వానిస్తున్నారు.

**బ్రోచే అమ్మ :**

ఆపద్కాలంలో తన భక్తులను బ్రోచే (కాపాడే) అమ్మగా వెలిసిన గ్రామ దేవత బ్రోచమ్మగా కీర్తించబడుతూకాలక్రమంలో పోచమ్మగా నామ రూపాంతరం చెంది, జగిత్యాల వాసులచే నిత్య పూజలందుకుంటోంది. ప్రతిరోజు పోచమ్మ తల్లిని దర్శించుకునే భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో మొక్కులు, ముడుపులు చెల్లించుకొని, అమ్మవారి కరుణాకృపకుపాత్రులవుతున్నారు. మహిళలు శోభాయాత్రతో తరలివచ్చి అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటున్నారు. కోటి దేవుళ్ళకు దీపం పెట్టినా... పోచమ్మకు నైవేద్యం పెట్టినా మరువరు ఇక్కడి ప్రజలు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి, తమ కుటుంబాలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకుంటారు. స్థల పురాణం: 1961వ సంవత్సర కాలంలో గ్రామంగా ఉన్న జగిత్యాల కలరా వ్యాధి సోకి గ్రామస్తులందరు మృత్యువాపడుతున్న విపత్కర సమయంలో గ్రామ శివారులో స్వయంభూగా వెలసిన ఈ పోచమ్మతల్లిని ఆరాధించి, శాంతి హోమంచేసి, 3 రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలు చేయాలని సత్సంకల్పంతో అంగడిమఠం మునెయ్య అనే అర్చకులు ఈఉత్సవాలను ప్రారంభించినారు. ఆనాడు తగ్గుముఖం పట్టిన కలరా వ్యాధి 62 ఏళ్ళు గడిచినా... ఈ నాటి వరకు జగిత్యాలలోప ఒక్కరికి సోకకపోవడం విశేషం. అంతే కాకుండా 1962 జనవరి 16వ తేదీన అష్టగ్రహ కూటమిచే మహా





సంక్షోభంకలిగిన ఉపద్రవ సమయంలో ఈ పోచమ్మతల్లి అనుగ్రహంతోనే జగిత్యాల గ్రామస్తులు క్షేమంగా ఉన్నారనేది ఆనాటి నుండిప్రతి సంవత్సరం ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతోంది. ఉత్సవాల నిర్వహణ : ప్రతి సంవత్సరం పొలాల అమావాస్యకు 3 రోజుల ముందు నుండి ఈ పోచమ్మతల్లి ఉత్సవాలనుప్రారంభిస్తారు. మొదటి రోజు నుండి నిరంతర భజన కార్యక్రమాలు, అమ్మవారి విశేషార్చనలు, భోగములు, సాంస్కృతికార్యక్రమాలు నిర్వహించి, ధూపదీప నైవేద్యాలతో అమ్మవారిని స్తుతిస్తారు. చివరి రోజున పొలాల అమావాస్య నాడుగోపాల కాలువలు నిర్వహించి, చిన్నికృష్ణుని వేషధారణలో ఉట్టిని కొట్టే కార్యక్రమాన్ని చేపడతారు. ఆ తదుపరి వచ్చేఆదివారం అన్నదాన కార్యక్రమమును ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తారు. ప్రస్తుతం 63వ వార్షికోత్సవములు ఈనెల 20 బుధవారము నుండి ఈనెల 22 శుక్రవారమువరకు నిర్వహిస్తున్నారు. ఇట్టి వార్షికోత్సవాల సందర్భముగా భక్తులు, దాతల సహాయ సహకారములతో ఆలయ కమిటీవారు రేయింబవళ్ళు కృషిచేసి, ఆలయమును అత్యంత ఆకర్షణీయముగా, అధునాతనముగా తీర్చిదిద్దడం జరిగింది. వార్షికోత్సవాలలో భాగంగా వివిధ భజన మండలిల వారిచే భజన కార్యక్రమములు మరియు మహిళలచే లలితా సహస్రనామార్చనలు, ఈనెల 22 శుక్రవారం రోజున సద్గురు మహాదేవస్వామి, గుడిమెట్ల (అంగడిమఠం) భువనేశ్వర్ గారి ఆధ్వర్యములోసామూహిక కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమములు ఇతోధికముగా నిర్వహించనున్నారు. ఇట్టి కార్యక్రమములోభక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా ఆలయ పూజారి అంగడిమఠంచరణ్కుమార్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు నాగమల్ల మనోహర్, ప్రధాన కార్యదర్శి రాజగోపాలచారి, కోశాధికారిరేపల్లె హరికృష్ణలతో పాటు కార్యవర్గ సభ్యులు సంగని విద్యాసాగర్, లింగ శ్రీనివాస్, జగనామ గంగాధర్, ములస్తంమల్లికార్జున్, అయిలా చంద్రప్రకాశ్, గాజోజి రాఘవాచారి, మగ్గిడి గంగాధర్, తుమ్మనపెల్లి సుగుణాకర్ లు పాల్గొన్నారు



## రాజీవ్ గాంధీ దూరదృష్టి వల్లే భారతదేశం

# ఐటీ విప్లవం దిశగా పయనించింది..

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దూరదృష్టి వల్లే భారతదేశం ఐటీ విప్లవం దిశగా పయనించిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. న్యూ ఢిల్లీలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన మహా నివాళి కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంపీలతో కలిసి పాల్గొన్నారు. ఎంపీ వంశీకృష్ణ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నేటి యువతకు టెక్నాలజీ ఆధారిత భవిష్యత్తు సిద్ధమైందని గుర్తుచేశారు. ఆయన కాలంలో అమలు చేసిన 18 ఏళ్లకు ఓటు హక్కు, పంచాయతీ రాజ్ సంస్కరణలు, ఆధునిక టెలికమ్యూనికేషన్ విస్తరణలిలి భారత ప్రజాస్వామ్యానికి మైలురాళ్లు అయ్యాయని వివరించారు. రాజీవ్ గాంధీ కలలలోని భారతదేశం యువత ఆధారంగా, విజ్ఞానం ఆధారంగా ఎదిగే శక్తివంతమైన దేశమని, ఆ కలను నెరవేర్చే దిశగా రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని ఎంపీ అన్నారు. అంతేకాకుండా, రాజీవ్ గాంధీ వారసత్వాన్ని కొనసాగిస్తూ, తెలంగాణ అభివృద్ధి ప్రజాస్వామ్యం బలపర్చడం వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడం కోసం తాను ఎప్పటికీ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.

# చేతిరాత పోటీల నమోదు ప్రక్రియ



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** జిల్లా పాలనావిభాగం, విద్యాశాఖ, పార మిత విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల కు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించనున్న జిల్లాస్థాయి ఆంగ్ల చేతిరాత పోటీల నమోదు ప్రక్రియ ఆగష్టు 21 వ తేదీ నుండి ప్రారంభం అవుతుం దని పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు తెలిపారు. చేతివ్రాత పోటీల లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారుఆగష్టు 21 నుండి ఆగష్టు 31, 2025 లోపు వివరాలను సమర్పించి నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. ఈ పోటీలను సెప్టెంబర్ 7న కరీంనగర్ లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం గురించి ఏమైనా సందేహాలు ఉంటే 8686080005 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# పాడి పశువులతో ఆర్థికంగా వృద్ధి చెందాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.. దేశాయిపేటలో పశువుల పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పాడి పశువులను సద్వినియోగం చేసుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షి ంచారు. బుధవారం గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామంలోని ప్రగతిభవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో 17 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కరికి 2 చొప్పున మొత్తం 34 పాడి పశువులను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేసే పశువుల డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. వీటిని వినియోగించుకొని ఆర్థికంగా ప్రజలు ఎదగాలన్నారు. 2 పశువులను క్రమ పద్ధతిలో పోషణ నిర్వహించుకొని 10 పశువుల స్థాయికి ఎదగాలని సూచించారు. పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగు లో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని పశు వైద్యాధికారిని ఆదేశించారు. గ్రామంలోని 17 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 2 చొప్పున 34 పశువులు పంపిణీ చేశారు. భవిష్యత్తులో మండల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు సమయం పడుతుందని వెల్లడించారు. సబ్సిడీతో పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. పశువుల ద్వారా ప్రతి దినం రూ. 2 వేల ఆర్థిక ఆదాయం సమకూరుతుందని తెలిపారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. వర్షాకాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని, వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిన పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. బర్రెలకు ఆరోగ్యపరంగా, బీమా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని ఆయన



సూచించారు. పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని, లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పశు వైద్యాధికారి అంజి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంఘ రాష్ట్ర నాయకులు పర్ష హనుమాన్లు లతోపాటు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, రైతులు నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ కోర్సులతో

# నిరుద్యోగ యువతకు ఉపాధి

ఉద్యోగ బాట పట్టిన నిరుద్యోగులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త :** పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో చదువుకున్న విద్యార్థులు హైదరాబాద్‌లో ఉద్యోగం రావడంతో ఉపాధి బాట పట్టారు. పెద్దపల్లి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఐటిఐలో టాటా కంపెనీ నూతన కోర్సులు తీసుకురావడంతో నిరుద్యోగ యువకులు ఆ కోర్సులలో చదువుకొని తమ ప్రావీణ్యం సాధించారు. దీంతో ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లోని తుక్కుగూడలో వారికి అపాయింట్మెంట్ లెటర్ రావడంతో హైదరాబాద్‌కి ఉద్యోగరీత్యా తరలి వెళ్లారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమాలతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ ఐటిఐలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశా లు మెరుగ్గా లభిస్తున్నాయంటూ తాము టాటా కంపెనీ ప్రవేశపెట్టిన మ్యానుఫ్యాక్చరింగ్ 1 ఇయర్ కోర్స్ చదవగా అపాయింట్మెంట్ లెటర్ రావడంతో హైదరాబాద్‌కు తరలి వెళ్తున్నామని అన్నారు. వెళ్లిన వారిలో సాయి రోహిత్ గౌడ్, సుమిత్, ఆదిత్య, ముఖేష్, పి.సాయి కిరణ్, ఎ.సాయికిరణ్, ఫరాజ్, నితిన్, ఎ.శివమణి, అభి, శివ కుమార్, యశ్వంత్ ఉన్నారు.



# ఎమ్మెల్యే కవ్వంపల్లి సోదరుడు రాజేశం మృతి

**రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారుల నివాళులు**

**అంతిమయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు**

**మానకొండూర్, ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇంట విషాదం చోటు చేసుకుంది. బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం (67) బ్యాంకు ఉద్యోగి తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. రాజేశం కు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సోదరుడు రాజేష్ మృతి చెందిన విష యం తెలియగానే ఎమ్మెల్యే కవ్వంపల్లి, వారి కుటుంబ సభ్యులు కన్నీటి పర్వతమయ్యారు. మృతి విషయం తెలియగానే జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు అధికారులు రాజేశం సగృహమైన కరీంనగర్ కు తరలివచ్చి ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను, కుటుంబసభ్యులను ఓదారుస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అంతక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్, ట్రాఫిక్ ఏసీపీల తోపాటు పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజ కవర్గ మాజీ అధ్యక్షుడు పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, నగర మండల పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంధ్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, బండారు రమేష్, అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మద్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, పార్టీ నాయకులు తుమ్మెనపల్లి శ్రీనివాసరావు, గంకెడి



లక్ష్మారెడ్డి, బుదారపు శ్రీనివాస్, బి. రాఘవరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, అలవాల కోటి, మాతంగి అనిల్, కొమ్మెర దేవేందర్ రెడ్డి, మడుపు శ్యామ్, ప్రేమ్‌కుమార్, కొంద్రసురేష్, కనకం అశోక్, తాళ్లపల్లి నరేష్ గౌడ్, బక్కారెడ్డి, గొల్లెన కొమురయ్య, తీగల పుష్పలత , బందెల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండారు తిరుపతి, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# లారీ కుటుంబాలు రుణ పడి ఉంటాం

**రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందురు శ్రీనివాసరెడ్డి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యేకు రుణ పడి ఉంటామని రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందురు శ్రీనివాసరెడ్డి అన్నారు. గోదావరిఖని గంగానగర్‌లోని రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆర్ఎఫ్‌సిఎల్ ఎరువుల లోడిరగ్ కొరకు 30శాతం రామగుండం ఏరియా లారీ యజమానుల సంఘానికి యూరియా లోడిరగ్ కొరకు యాజమాన్యాన్ని డిమాండ్ చేసిన సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు, రామగుండం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సభ నిర్వహించి, మాట్లాడారు. ఈ సమావేశంలో ఎండి. ఖాజా మొహినొద్దీన్, తంగెళ్ల పాండు రంగారావు, గంద్ర రఘుపతి రావు, కర్రి తరుణ్ కుమార్, ఎండి. అర్షద్, వైద్య శ్రీనివాస్, ఎండి. సలీం పాషా, రాంరెడ్డి, గుడికందుల లచ్చయ్య, ఎండి. రాజ్‌మహ్మద్, సయ్యద్ కరీం, గంద్ర ఆనంద రావు, మాదారపు హరీష్ రావు, పొన్నం శ్యామ్ సుందర్ గౌడ్, చల్లా రాజిరెడ్డి, బొద్దుల శ్రీనివాస్, ఎండి. ఖరీం, ఎండి. మోహిత్ ఖాన్, మేడి శ్రీనివాస్, చెల్పూరి సతీష్, మేకల రవి యాదవ్ తదితరులున్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం లో.... నిరంతరం యూరియా కొరత సిగ్గుచేటు

**- రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి**

**-ప్రధాన కార్యదర్శి గోలి బాపురెడ్డి.**

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలంలోని రైతులకు యూరియా బస్తాలు సకాలంలో అందించడంలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని దీనిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం చిగురుమామిడి మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం రోజున ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం ముందు నిరసన, ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, గోలి బాపు రెడ్డిలు మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా మండలంలో యూరియా బస్తాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం లో యూరియా కష్టాలు ఉండడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో యూరియా కష్టాలు తీవ్రం అయ్యాయని దీనిని పరిష్కరించడంలో స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఘోరంగా విఫలమయ్యారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు యూరియా కోసం ప్రతిరోజు ప్రాథమిక సహకార కేంద్రం వద్ద బారులు తీరుతూ చెప్పులు పెట్టి గంటల తరబడి లైన్లో నిల్చున్న పొన్నం ప్రభాకర్ కు కనీస కనికరం లేకుండా పోయిందని రైతులను గోస పెట్టిన ఏ ప్రభుత్వం కూడా నిలవదని వారు అన్నారు. పట్టాదారు పాసు బుక్కు ఆధార్



కార్డు ఉంటేనే యూరియా ఇస్తున్నారని ఇది చాలా దుర్మార్గమైన చర్యని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియాతోపాటు నాన్ లిక్విడ్ కొంటేనే యూరియా బస్తా ఇస్తున్నారని రైతుకు ఇష్టం లేకున్నా అంటగడుతున్నారని ఆరోపించారు. కృత్రిమ కొరత సృష్టించి బయట విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని దీనికి అడ్డుకట్ట వేయాలన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని వెంటనే రైతులకు చిగురుమామిడి మండలంలో సరిపడ యూరియాని తెప్పించాలని లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, గోలి బాపు రెడ్డిలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముద్రకోల రాజయ్య, మనోజ్, మహేందర్, రెడ్డి, ఐలయ్య, గంగారెడ్డి మల్లారెడ్డి, రామస్వామి, పోచయ్య, స్వామి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి

**ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ డిమాండ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**




దేశ వ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎండి. రాసుద్దిన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమ ల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, వివిధ ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమాన పనికి సమాన వేతనాలు అమలు, చట్టబద్ధహక్కులు, నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం ఐఎఫ్‌టియు జాతీయ స్థాయిలో ఉద్యమానికి పిలుపు నిచ్చిందని, ఇందులో భాగంగా సెప్టెంబర్ 7న హైదరాబాద్‌లో జరుగుతున్న సదస్సులో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు డి.బ్రహ్మానందం, ఎ.వెంకన్న, జె.సీతారామయ్య, ఈ.నరేష్, బి.అశోక్, కొండపల్లి శ్రీను, ఎన్.సంజీవ్, మోత్కురి మల్లికార్జున్, అంజయ్య, మల్లేష్, పద్మ, బుచ్చమ్మ, రమేష్, శేఖర్, యాదగిరి, సదానందం, మొగిలి తదితరులున్నారు.

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన సిపి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేశారు. ఈ వాహనాన్ని రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో సీపీ అంబర్ కిషోర్ బుధవారం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాలతో రూపొందించ బడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నదని, ఇకపై ఏదైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకొని సంఘటన జరిగిన స్థలం నుండి రక్త మరకలు, వ్రేలి ముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మ్కొబెల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ.రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ఎఫ్ఎస్ఎల్ మంచిర్యాల, ఇన్‌స్పెక్టర్‌లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, ఆర్ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తదితరులున్నారు.

# రామగుండం పశ్చిమ మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఎన్టీపీసీ జ్యోతినగర్ జడ్పిహెచ్ఎస్ క్రీడా మైదానంలో ఈ నెల 22, 23 తేదీలలో రామగుండం పశ్చిమ మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి జి.మల్లేశం తెలిపారు. 22న బాలికల అండర్ 14, 17 విభాగంలో కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే 23న బాలురకు కబడ్డీ, కోకో, వాలీబాల్ నిర్వహించబడుతాయని తెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుతో ఎస్‌జిఎఫ్ ధ్రువీకరణ పత్రాలు విధిగా తీసుకురావాలని తెలిపారు. మరింత సమాచారం కోసం రామగుండం జడ్పిహెచ్ఎస్ ఫిజికల్ డైరెక్టర్ ఎ.విజయ్ కుమార్‌ను 9849218365, ఎన్టీపీసీ జడ్పిహెచ్ఎస్ ఫిజికల్ డైరెక్టర్ ఎండి.జావిద్‌ను 9177885183 నెంబర్ల ద్వారా సంప్రదించాలని తెలిపారు.

# వైకుంఠ రథానికి దాతల విరాళాలు

**కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో వైకుంఠ రథం తో పాటు, ఫ్రిడ్జ్ లేని కారణంగా మండల కేంద్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృశ్య బుధవారం మండల కేంద్రంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని మూల రమణారెడ్డి, కేతుపల్లి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మొదటిగా గోపగోని సారయ్య గౌడ్ పదివేల రూపాయలు విరాళం అందించారు . ఆయనతోపాటు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ 15,000వేలు, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు 10,000 , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య తో పాటు మండలానికి చెందిన పలువురు సుమారు లక్ష రూపాయల వరకు విరాళం అందించినట్లు వారు తెలిపారు. 5000 రూపాయలు విరాళం ఎం.డి మున్నీర్, బంగారు రమేష్, మాదాసు సతీష్, కేతుపల్లి నరసింహారెడ్డి, గూడపు జనార్దన్ రెడ్డి, రావి సదానందము, పోశాల సదానందం, గాజుల మోహన్ విరాళాలు ఇచ్చినట్లు తెలిపారు. పోట్యా ల మొండయ్య 2000 వేలు ఇచ్చిన దాతలకు వైకుంఠ రథము సహకరించిన దాతలకు ట్రస్టు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రయాణికులకు సంకటంగా మారిన పశువులు

**పశువుల సంతల మారిన ప్రధాన జెండా కూడలి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జెండా కూడలి వద్ద నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో పశువులు నిత్యం రోడ్లపై ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం కావడంతో వివిధ మండలాల నుండి నిత్యం వేలాది మంది ప్రజలు నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడానికి ఇక్కడికి వస్తుంటారు. ఈ ప్రాంతంలో కూరగాయల మార్కెట్, షాపింగ్ మాల్స్, కిరాణా షాపులు, చికెన్ సెంటర్లు ఉండడంతో పశువుల కారణంగా వినియోగదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా రోడ్డ పక్కనే గ్రామీణ ప్రాంతాలకు చెందిన చిరు వ్యాపారులు కూరగాయలు, పండ్లు అమ్ముతూ ఉంటారు. దీంతో కొన్ని సార్లు పశువులు కొట్లాడుకోవడంతో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసే వ్యక్తులు, నడుచుకుంటూ వెళ్లే పాదాచారులు సైతం గాయాల పాలైనప్పటికీ



పట్టణానికి చెందిన పశువుల యజమానులు మాత్రం తమకు ఆ నిబంధనలు వర్తించవన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై పశువుల యజమానులతో పలుమార్లు మున్సిపల్ కౌన్సిల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి రోడ్లపైకి పశువులను విడిచి పెట్టొద్దని విజ్ఞప్తి చేసినప్పటికీ పెడచెవిన పెడుతున్నారు. ఇప్పటికైనా రోడ్లపై పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ఐటిఐ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ నగర్ లో తాము కొనుగోలు చేసిన భూముల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఐటిఐ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శాంతినగర్‌లో గతంలోనే డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు వారి స్థలాల్లో ఇండ్ల నిర్మాణాలు చేపడితే పట్టణానికి చెందిన రాంసింగ్, అతని కుటుంబీకులు, అనుచరులు ఆ భూములు మావెనంటూ తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నా రన్నారు. తమ స్వంత స్థలాన్ని ఇతరులకు అద్దెకు ఇస్తే కూరగాయలు దుకాణం ఏర్పాటు చేసుకోగా రాంసింగ్ అడ్డుకున్నాడని వాపోయారు. ప్లాట్ కొన్న వ్యక్తి ఖాళీగా ఉంచితే ఆ భూమి మాదేనని అడ్డుపడుతున్నారని గోడు వెల్లబుచ్చుకున్నారు. ఖాళీ ప్లాట్లలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి నుండి తమకు రక్షణ కల్పించి కష్టపడి కొనుక్కున్న ప్లాట్లలో నిర్మాణాలకు అడ్డుపడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో జి.కృష్ణా రెడ్డి ఉన్నారు.

## 8వ వేతన కమిటీని కేంద్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని డిమాండ్

ఓదెల,ప్రభాతవార్త:



ఢిల్లీ ఎన్నికలు సమీపిస్తున్నా తరుణంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8 వ వేతన సంఘాన్ని కేంద్రం ప్రకటించి ఇదివరకు 8వ వేతన కమిటీని నియమించక పోవటం వల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ,పెన్షనర్లు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని, జనవరి0 12026 నుండి చెల్లించాల్సి న నూతన వేతనాలు ఇప్పటివరకు చెల్లించలేదని 8 వ వేతన సంఘం ఛైర్మన్ గాని ,సంఘం సభ్యులని గాని నియమించక పోవటం శోచనీయం అని తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యు.మహేందర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, సేవలన్నింటిని కేంద్ర ప్రభుత్వ ఉద్యగులు ప్రజలకు త్వరిత గతిన, పార దర్శకముగ అందిస్తున్నప్పటికి ఉద్యోగుల వేతనాల సవరణ విషయం లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం చాలా బాధాకరమని , 8వ వేతన సంఘన్ని కేంద్ర సర్కార్ నియమించి జనవరి 12026 నుండి నూతన వేతనాలు అందించాలని, గ్రామీణ తపాలా ఉద్యోగులను 8వ వేతన సంఘంలో చేర్చాలని,పెన్షనర్లకు యధావిధిగా పెన్షన్ అంద చేస్తూ పాత పెన్షన్ ప్రకారం ప్రయోజనాలను అందిచాలని డిమాండ్ చేశారు. .ఈ సందర్బంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సమాఖ్య పిలుపు మేరకు ఓదెల మండల కేంద్రం లోని తపాలా కార్యాలయ ఆవరణలో తపాల ఉద్యోగులతో కలిసి తమ నిరసనను తెలిపారు.ఈ కార్యక్రమాలలో తపాలా ఉద్యోగులు ఉస్మాన్,ముత్తయ్య, వెంకటేష్, సాయిరాం,రఘు,రిషిక,రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆదేశాల మేరకు జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం బస్టాండ్ ఆవరణలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశం పాల్గొని,మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలని,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశాభివృద్ధిలో కీలక పాత్ర వహించారని తెలిపారు.గ్రామ పంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ డైరెక్టర్లు కందుకూరి అంజయ్య,కొంద్ర సంతోష్ కుమార్,కోరేపు సంపత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరగాని లింగయ్య గౌడ్,గౌస్ పాషా,ముమ్మడి రవి,అమరగాని సాయి,కొట్టే సంజీవ్,ఆవుల సంతోష్,చెరుకు కనకయ్య, చింతమల్ల రాములు,నెరువట్ల దుర్గయ్య,నెరువట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు అసత్య ప్రచారాలు నమ్మొద్దు

**ఏవో భాస్కర్, చైర్మన్ సుమన్ రెడ్డి**

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలో పోత్కాపల్లి లో నీ పాక్స్ కేంద్రం లో మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి బుధవారం యూరియా బస్తాల పంపిణీ పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలం లో యూరియా కొరత లేదని, అసత్య ప్రచారాలు నమ్మొద్దు అని తెలిపారు. మండలం ఈ వానకాలం సీజన్ కి సుమారుగా 1700 మెట్రిక్ టన్నుల యూరియా సుమారు38 వేల బస్తాలు సరఫరా చేశామని తెలిపారు. ప్రతి రోజు ప్రభుత్వం అలాగే ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో యూరియా స్టాక్ వస్తుందని తెలిపారు ఇంకా మన మండలం కి రావాల్సి న స్టాక్ విడతలవారీగా వస్తుంది అని తెలిపారు. మండలం లో పోత్కపల్లి పాక్స్ , అలాగే కొలనూర్, గుంపుల, గూడెం, ఓదెల , పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామాల్లోని ప్రైవేటు దుకాణాల్లో యూరియా నిల్వలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. రైతు సోదరులు, అవసర మేరకు యూరియా బస్తాలు తీసుకోవాలని సూచించారు. కొందరు, సామాజిక మాధ్యమాల్లో యూరియా కొరత ఉందని ఆధారాలు లేని పోస్ట్ లు పెట్టి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని అందువలన రైతులు యూరియా దొరకదేమో అని మూడు దఫాల కి సరిపడ యూరియా కొరకు చూస్తున్నారని, అలా యూరియా లేదు అని ఆధారాలు లేని అసత్య ప్రచారాలు చేసే వారి పై అధికారులు దృష్టి పెడుతున్నామని తెలిపారు. బుధవారం పోత్కాపల్లి పాక్స్ లో 1334 బస్తాలు రైతుల అవసరనిమిత్తం అందుబాటు లో ఉంచి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు మూడవ దఫా యూరియా ను నానో యూరియా రూపం లో పిచికారి చేసుకోవాలి అని అన్నారు. మోతాదు కి మించి యూరియా వాడకం వలన చీడ పీడలు పెరిగి ,పంట దిగుబడి తగ్గడం తో పాటు భూ సారం దెబ్బ తిని భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములు అందించ లేమని తెలిపారు. మన మండలం కి కేటాయించిన యూరియా బస్తాలు మన మండల రైతులే వినియోగించుకోవాలని. బంధువుల కొరకు ఇతర జిల్లాలకు యూరియా బస్తాలు తీసుకువెళ్లే వారిపై దృష్టి పెట్టామని తెలిపారు, వారి వెంట ఏఈఓ మోనిక ఉన్నారు.

## పరాయి దేశం నుండి ఇండియాకు రప్పించిన కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనికి చెందిన ముస్లిం మహిళ దుబాయిలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి సహకారంతో పార్టీ వర్కింగ్ కేటీఆర్‌ని కలవడంతో వెంటనే మహిళను ఇండియాకు సురక్షితంగా తీసుకువచ్చినందుకు రామగుండం మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ కేటీఆర్ నివాసంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను, రైతులను, వ్యాపారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ సందర్భంగా కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాహిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారం కోసం కృషి

**ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం**

గోదావరి ఖని, ప్రభాత వార్త:



సింగరేణి లో మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి గుర్తింపు సంఘం ఏఐటియుసి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి మైనింగ్ స్టాఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో పని చేస్తున్న మైనింగ్ స్టాఫ్ కు ఏ వన్ గ్రేడ్ నుంచి ఈ వన్ గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని, కోల్ ఇండియా లాగా సింగరేణి లో అలవెన్సుల పై ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని, నైట్ షిఫ్ట్ అలవెన్సు ఇవ్వాలని, ప్రతి మైన్ నుంచి మైనింగ్ స్టాఫ్ నుండి కూడా బెస్ట్ సూపర్ వైజర్ అవార్డు ఇవ్వాలని, కోల్ ఇండియా లో ఏ వన్ గ్రేడ్ లో ఉన్న ఓవర్ మెన్ లకు సెకండ్ క్లాస్ (శిలీలిది) సర్టిఫికెట్ ఉన్న వారికి ఎలాంటి ఎగ్జామ్ లేకుండా ఈ2 గ్రేడ్ ఇవ్వడం జరిగిందని, సింగరేణి లో కూడా అమలు చేయాలని, గని ప్రమాదాల్లో సూపర్ వైజర్ లను మానసిక వేదింపులకు గురి చేయడం మానుకోవాలని, కే.ఎల్.ఆర్ కొత్తగూడెం సాయంత్రం బిటెక్ చేయడానికి అనుమతి ఇచ్చిన విధంగా రామగుండం రీజియన్ పరిధిలో ఉన్న జేఎన్టీయూ, మంథని, బెల్లంపల్లి రీజియన్ పరిధిలో అజ్ఞా మంచిర్యాల కళాశాల లో పై చదువుల కోసం అనుమతి ఇవ్వాలని, సింగరేణి లో ఓవర్ మెన్ పదోన్నతి విషయం లో ఒకే విధానం అమలు చేయాలని తదితర అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పెర్క మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, మైనింగ్ స్టాఫ్ రఘు మనోజ్, వినయ్ కుమార్, రవి, శ్రీనివాస రావు, రవి కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల నియంత్రణకు నేరెళ్ల గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూడూరు పల్లె దవఖాన పరిధిలోని నేరెళ్ల గ్రామంలో డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో సీజనల్ డిసీస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ నాగరాజు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 59 మంది రోగులకు ఉచితంగా వైద్యం చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. అనుమానిత జ్వర పీడితులకు ఆర్‌డిటి, బిఎస్ పరీక్షలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్ మాధవి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకట రమణా రెడ్డి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# బిసి అభ్యర్థిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టిన ఎన్డీఏ సర్కార్

-- బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** బిసిల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి చిత్తశుద్ధి లేదని, ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బిసి అభ్యర్థిని కూడా బలపరచని దుస్థితిలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి తెలంగాణకు చెందిన రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును అభ్యర్థిగా ప్రకటించారని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ తెలిపారు. బిసి అభ్యర్థిని ఉప రాష్ట్రపతిగా నిలబెట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనన్నారు.

# పిల్లల వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

-- జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా అతహరి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వావిలాల ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా అతహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించి, వాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాక్సిన్ కోల్డ్ చైన్ ను పరిశీలించారు. పిల్లల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పాలిచ్చే తల్లులకు తగిన సూచనలను ఇచ్చారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించి చెప్పారు. వర్షాకాలంలో పిల్లలకు వచ్చే వ్యాధుల గురించి వివరిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వాక్సిన్ రూమ్ కోల్డ్ చైన్ సిస్టమును పరిశీలించారు. రికార్డ్స్, రిజిస్టర్లును పరిశీలించి వైద్య సిబ్బందికి తగిన సూచనలను ఇచ్చారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ సాయి కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామక్రిష్ణ, ఏఎన్ఎం రమ, ఆశా కార్యకర్తలు సుమలత, రమ, లక్ష్మి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లి రాజేశం పార్ధీవ దేహానికి నివాళులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

మానకొండూరు శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా కరీంనగర్ జిల్లా కేంద్రం రాజీవ్ చౌక్ లోని వారి నివాసంలో బుధవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కవ్వంపల్లి రాజేశం పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, శాయంపేట మాజీ సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులు పరిష్కరించి.. వెంటనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి..

తాపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోర్టుల్లో అపరిశకృతంగా ఉన్న కోర్టు కేసులను తక్షణమే పరిష్కరించి, వెంటనే ఉపాధ్యాయులకు పదోన్నతులు షెడ్యూల్ ప్రకటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలని కరీంనగర్ జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తాపస్) జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రావు డిమాండ్ చేసారు. బుధవారం హుజురాబాద్ మండల పరిధిలోని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తాపస్ సభ్యత్వ అభియాన్‌లో భాగంగా హుజురాబాద్ మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలు చెల్పూర్, సిర్సపల్లి, వెంకట్రావ్‌పల్లి, పోతిరెడ్డిపేట, రాంపూర్, హుజురాబాద్, బోర్నపల్లి, సింగాపూర్ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి, వారు ఎదుర్కొంటున్న వృత్తి పరమైన సమస్యలు ప్రభుత్వం పరంగా ఉపాధ్యాయులకు చెందవల్సిన సౌకర్యాలపై పలు విషయాలు చర్చించినట్లు జిల్లా కార్యదర్శి అన్నమనేని తిరుపతి రావు వెల్లడించారు. ఉపాధ్యాయ సంఘ సభ్యత్వం నమోదు



కార్యక్రమం ఆయా పాఠశాలలను సందర్శించి అనేక మంది ఉపాధ్యాయులపై సమస్యలపై మాట్లాడి సభ్యత్వం చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులను మంజూరు చేయడంలోను, పదోన్నతులకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంలోను, కోర్టులో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తత్సారం చేస్తుందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. కోర్టులలో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక దృష్టి పరిష్కరించాలని పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని, ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని తిరుపతి రావు డిమాండ్ చేసారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన 10వేల పిఎస్ హెచ్ఎంల పోస్టులను డిఈఓడి, బిఈడి, ఎస్‌జిడిలచే భర్తీ చేయాలని పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. పిఆర్సీ రిపోర్టులను ప్రభుత్వం తెప్పించు కుని, మానవీయకోణంలో పరిశీలించి, అమలు చేయాలని తిరుపతి రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అదే విధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద ప్రతినెల జీతాలు మొదటి తారీఖున చెల్లించాలని, కెజిబివిలో పనిచేస్తున్న సిబ్బందికి సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, మినిమం టైం స్కేల్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు రాచకొండ పవన్‌కుమార్, లక్కాకుల రాంప్రసాద్, మండల అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్‌కుమార్, పి సదయ్య, టి సంపత్‌కుమార్, బి తిరుమల, జి సమ్మిరెడ్డి, వి శ్రీనివాస్, పృథ్వీరాజ్‌సింగ్, వెంకటేష్, యం శ్రీదేవి, మారుతి ప్రసాద్, దయాకర్, వెంకటేశ్వర్లు, ప్రశాంత్ కుమార్‌లతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఈ నెల 22న బంద్‌కు పిలుపు.. జెఎసి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏళ్ల తరబడి గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల నుండి వచ్చిన మార్వాడీలు అనేక విధాలుగా ఈ ప్రాంత ప్రజలను వ్యాపారాల పేరుతో దోచుకుంటున్నారని, తెలంగాణలోని అన్ని కుల వృత్తులను దెబ్బ తీస్తున్నారని, ఇక్కడి ప్రాంత ప్రజలను వంచనకు గురిచేస్తున్నారని తెలంగాణ ఓయూ జెఎసి ఇచ్చిన పిలుపుమేరకు నిరసనగా ఈ నెల 22శుక్రవారం హుజురాబాద్ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్ బుధవారం పత్రిక విలేకరులకు వెల్లడించారు. తెలంగాణ ప్రాంతంలో విద్యావంతులైన నిరుద్యోగులు, కర్షకులు, కార్మికులు ఉపాధి దొరకక ఇక్కడ నానా అవస్థలు పడుతున్నారని, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వారు ఇక్కడ అనేక రకాల వ్యాపారాలు పెట్టి మొదటి క్వాలిటీ వస్తువులు అమ్మకుండా, రెండు, మూడు రకాలకు చెందిన నాసిరకం వస్తువులను అధిక ధరలకు అమ్ముతూ, ఈ ప్రాంత ప్రజలను నిండుగా దోచుకుంటున్నారని, వారి షాపులలో వారి కులానికి, వారి ప్రాంతానికి చెందిన వారికే ఉపాధి కల్పిస్తున్నారని ఇక్కడి ప్రజలకు చీపురుపట్టి ఊడ్చే అవకాశం కూడా ఇవ్వడంలేదని ప్రజాసంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో మార్వాడీ గో బ్యాక్ అంటూ.. చేయి ఎత్తి.. గొంతెత్తడి మన బ్రతుకులను మనమే కాపాడుకుందాం. తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగానైతే ఐక్య ఉద్యమాలు చేసామో.. ఇప్పుడు అదే తరహాలో ఉద్యమాలు చేసి పోరాడాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆలోచన చేయండి.. ఆత్మ పరిశీలన చేయండి అంటూ ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు, జెఎసి ప్రారంబించిన ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలంటూ ప్రజాసంఘాల నేత వేల్పుల ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# హుజురాబాద్ లో నానో యూరియా పై అవగాహన

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపు లో గల రైతు వేదికలో బుధవారం రైతులకు డీలర్లకు నానో యూరియా వాడకంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో హుజురాబాద్ ఏడిఏ జి. సునీత మాట్లాడుతూ నూతన వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ, రైతులకు పెట్టుబడి ఖర్చుల తగ్గింపు లక్ష్యంగా వ్యవసాయ శాఖ అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. హుజురాబాద్ డివిజన్ ఇఫ్కో సహకారంతో నానో ఎరువుల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సాంప్రదాయ యూరియా, డిఏపిల వాడకం వల్ల నేల, నీరు కలుషితం అవుతాయని, పెట్టుబడి ఖర్చులు పెరుగుతాయని అన్నారు. నానో యూరియా, నానో డిఏపి వంటి ద్రవ రూప ఎరువులు వాడటం ద్వారా తక్కువ పరిమాణంలోనే అధిక దిగుబడి సాధించవచ్చని అన్నారు. నానో ఎరువుల వినియోగ సామర్థ్యం 80 శాతం వరకు ఉంటుందని, వీటిని పంటకాలంలో ఒకసారి పిచికారి చేసుకుంటే సరిపోతుందని రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు క్షేత్ర ప్రదర్శనల ద్వారా



రైతులకు నానో ఎరువులపై అవగాహన కల్పించనున్నారని అన్నారు. ఇఫ్కో కంపెనీ జిల్లా మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ నానో ఎరువుల వల్ల పంట దిగుబడి పెంపు, భూసారం పెరుగుదల, రైతులకు వ్యయ భారం తగ్గింపు వంటి అంశాలపై వివరించారు. నానో యూరియా కొనుగోలు చేసిన రైతుకు ప్రమాద బీమా కలదని వివరించారు. నానో యూరియా వాడకంపై పలువురు రైతులు తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. నానో ఎరువులు వ్యవసాయ రంగాన్ని ఎలా విప్లవాత్మకంగా మార్చగలవో, పర్యావరణ హితమైన వ్యవసాయ పద్ధతులను ఎలా ప్రోత్సహించగలవో నిపుణులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి సిహెచ్ భూమిరెడ్డి, ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ, పలువురు ఏవోలు సూర్యనారాయణ, శ్రీ గణేష్, వైదేహి, ఖాదర్ హుస్సేన్, ఏఈఓ నిఖిల్, డీలర్లు, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ వాసి పుల్ల రఘువరన్ కు డాక్టరేట్ పట్టా

-- ఉస్మానియా యూనివర్సిటి స్నాతకోత్సవంలో ప్రధానం

**కమలాపూర్, ప్రభాత వార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో కమలాపూర్ గ్రామానికి చెందిన పుల్ల రఘువరన్ డాక్టరేట్ (పిహెచ్‌డి) పట్టాను అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్, కులపతి జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డా.వి. నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటి ఉప కులపతి ప్రొఫెసర్ ఎస్. కుమార్ చేతుల మీదుగా ఆయన పట్టా అందుకున్నారు. రఘువరన్ పరిశోధనా గ్రంథం "ఎఫెక్ట్ ఆఫ్ ఇంటర్వెల్ ట్రైనింగ్ ఆన్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఫిట్‌నెస్ అండ్ ఫిజియోలాజికల్ వేరియబుల్స్ ఆఫ్ ట్రైబల్ స్టూడెంట్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ " ప్రొఫెసర్ దీప్లా పర్యవేక్షణలో జరిగింది. ప్రస్తుతం ఆయన ఎంజెపి టిబిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో డీఎల్ ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. అంతేకాకుండా



కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో ఇటీవల నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ జితేష్ వి. పాటిల్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు చేతుల మీదుగా 2024-25వ సంవత్సరములో బాధ్యతాయుత ఉద్యోగ, కర్తవ్య నిర్వహణలో చేసిన సేవలు, కృషికి గుర్తింపుగా ప్రశంసా పత్రం తీసుకోవడం విశేషం.